
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.



సంపుటి : 23 | సంచిక : 139 | ది.6-8-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ఈ కాన్ఫరెన్స్ చరిత్రాత్మకమైనది - చంద్రబాబు నాయుడు



**అమరావతి,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం సచివాలయంలోని 5 వ బ్లాక్‌లో కలెక్టర్లతో సమావేశం అయ్యారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి భేటీ ఇదే కావడం గమనార్హం. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఇవాళ జరుగుతున్న కాన్ఫరెన్స్ చరిత్రాత్మకమైన కాన్ఫరెన్స్ అని, చరిత్ర తిరగరాయబోతోందని అన్నారు. అయిదేళ్లకు ముందు ఇదే కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో అప్పటి ముఖ్యమంత్రి ప్రజావేదికను కూలగొడతానని అన్నారని, గతంలో తాను సీఎం అయినప్పుడు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని... అయితే ఇప్పుడు మాత్రం ఆఫీసర్లలో మోరల్ దెబ్బతిన్నదని అన్నారు. ఈ రాష్ట్రానికి బ్రాండ్ ఏపీ దెబ్బతిన్నదని... అధికారుల మనోభవాలను దెబ్బతీసారన్నారు. ఢిల్లీకి ఇక్కడి నుంచి వెళ్లిన వారు కేంద్రంలో, ఆర్‌బీఐలో చాలా కీలకం అయ్యారని.. వరల్డ్ బ్యాంకులో కూడా పనిచేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. చిన్న తప్పు జరిగితే దాన్ని సరిచేయెచ్చు... అయితే విధ్వంసం జరిగిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే ఎంతో ప్రయత్నం చేయక తప్పదన్నారు. తాను మొదటి సారి ముఖ్యమంత్రి అయినప్పుడు కరెంటులేని గ్రామాలు ఉన్నాయని... ఇప్పుడు డ్రైవర్ లెస్ కార్లు వచ్చేశాయన్నారు. గతంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాక కాంపిటేటివ్ ఎకానిమీగా పోటీ పడ్డామని.. 2029కి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గట్టిగా పనిచేస్తే 2047 నాటికి మొదటి స్థానంలోకి వెళుతామని పేర్కొన్నారు. మనం గణితంలో ఎంతో ముందున్నామని... బ్రిటిష్ వారు ఇంగ్లీష్‌ను వదిలి పెట్టిపోయారని, ఈ రెండు ఐటికి డెడ్లీ కాంబినేషన్ దాన్ని అందిపుచ్చుకున్నామన్నారు. 1995 హైదరాబాద్‌లో బెస్ట్ ఎకోసిస్టమ్ క్రియేట్ చేయగా.. దాన్ని తరువాత వచ్చిన వారు కొనసాగించారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచంలో అతి ఎక్కువ పెర్ కెపిటా ఇన్ కం సాధించిన వారు ఇండియన్స్ అని.. అందులో 30 శాతం తెలుగువారు ఉన్నారన్నారు. ఈ అయిదేళ్లలో ఎన్నివిధాల ఇబ్బందులు పడ్డామో.. అన్ని విధాలా భాదింపబడ్డామన్నారు. ఎన్నికల్లో పునర్‌నిర్మాణం చేస్తామని పవన్ కళ్యాణ్, తాను హామీ ఇచ్చామని... ఇంకా ఎన్నో సమస్యలు వచ్చాయని తెలిపారు. ఈ రాష్ట్రం దశ దిశను సూచించేదిగా ఈ కలెక్టర్ కాన్ఫరెన్స్ ఉంటుందన్నారు. ప్రజా వేదిక ఉంటే అక్కడ పెట్టేవాళ్లమని, బటయపెట్టడం ఇష్టం లేక ఇక్కడే పెట్టామని చెప్పారు. గత ప్రభుత్వం అయిదేళ్లలో ఒక్కసారి కూడా కలెక్టర్ కాన్ఫరెన్స్ పెట్టలేదంటే ఎంతదారుణమో అర్థం చేసుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు.

## ధ్వంసమైన వ్యవస్థలను బలోపేతం చేసేందుకే అధికారంలోకి వచ్చాము

● రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి &పిఆర్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్



**అమరావతి, ఆగష్టు 5 (వార్తాప్రభ) :** పరిపాలనా పరంగా రాష్ట్రంలో సమూల మార్పు కోసమే రాష్ట్ర ప్రజలు పూర్తి మెజారీతో తమ కూటమికి అధికారాన్ని కట్టబెట్టారని, వారి ఆశలు, అభిరుచులకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్లు అందరూ పూర్తి స్థాయిలో సహకరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయితీ రాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పూర్తి స్థాయిలో వ్యవస్థలను ధ్వంశం చేసిందని, ధ్వంశమైనటువంటి వ్యవస్థలను అన్నింటినీ బ్రతికించేందుకు, బలోపేతం చేసేందుకు ఎన్నో ఒడిదుడులు ఎదుర్కొని అధికారంలోకి వచ్చామన్నారు. డా.బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన బలమైన రాజ్యాంగాన్ని గత పాలకులు అన్ని విధాలుగా నిర్వీర్యం చేస్తూ ఐఎఎస్, ఐపిఎస్ వ్యవస్థను పూర్తి స్థాయిలో చిధ్రం చేశారని, ఎవరినీ పనిచేయకుండా చేశారన్నారు. ఇటు వంటి పరిస్థితుల్లో ఎంతో అనుభవజ్ఞుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవం, ఆయన చేసే దిశా నిర్ధేశం, వారి సేవలు ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. వారి అపార అనుభవాన్ని, పరిపాలనా విధానాన్ని, దక్షతను నేర్చుకునేందుకు తనతో పాటు మంత్రి వర్గం అంతా సిద్ధంగా ఉందన్నారు. 2047 కల్లా భారత దేశం సూపర్ పవర్ కావాలనే లక్ష్యంలో భాగం వికసిత్ ఆంధ్రదేశ్ కూడా ముందుకు వెళ్లాలంటే జిల్లా కలెక్టర్లతో పాటు అన్ని వర్గాల ప్రజలు హాకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకూ ఎవరూ చేయని విధంగా రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబందించి ఈ ఏడాది ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయితీల్లో ఉపాధి హామీ పథకం అమలుపై పలు తీర్మానాలు చేస్తూ గ్రామ పంచాయితీలను బలోపేతం చేసే దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. అందుకు జిల్లా కలెక్టర్లు అంతా పూర్తి స్థాయిలో సహకించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2014-19 మధ్య కాలంలో దాదాపు 10 వేల గ్రామ పంచాయితీల్లో ప్రారంభించిన ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. పిఠాపురం నియోజక వర్గంలో గ్రే వాటర్ మేనేజ్మెంట్ విధానం ద్వారా లిక్విడ్ వేస్టు మేనేజ్మెంట్ విధానాన్ని అధునాత పద్దతిలో పైలెట్ ప్రాజక్టుగా నిర్వహించేందుకు ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్, ఇతర పథకాల క్రింద నిర్మించిన వ్యక్తి గత మరుగుదొడ్లను ఓడిఎఫ్ ప్లస్ క్రింద నిర్వహించనున్నట్లు తెలిపారు. జల్ జీవన్ మిషన్ క్రింద ప్రతి గృహానికి సురక్షిత త్రాగు నీటిని సరఫరా చేసేందుకు ఈ నెల 15 నుండి పల్స్ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది గ్రామ పంచాయితీల్లో 5 కోట్ల 40 లక్షల ట్యాప్ కనెక్షన్లను ఏర్పాటు చేయాలనే లక్ష్యాన్ని నిర్ధేశించుకోవడం జరిగిందన్నారు. దీనావస్థలో ఉన్న గ్రామీణ రోడ్ల పరిస్థితులను మెరుగు పర్చడంతో పాటు దాదాపు 4,729 కి.మి. మేర నూతన రోడ్లను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రంలో 29.23 శాతం మేర 37,431 చదరపు కి.మి. నోటిఫైడ్ అటవీ ప్రాంతం ఉందని, ఆ ప్రాంతానికి బయట 10,221 చదరపు కి.మి. పచ్చదనం విస్తరించి ఉన్న ప్రాంతంలో పాటు చెరువు తీరాలు, కొండ ప్రాంతాలు, పంచాయితీ భూములు, పలు సంస్థల భూముల్లో కూడా పచ్చదనాన్ని అభివృద్ధి పర్చేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. గుంటూరు, కర్నూలు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అటవీ ప్రాంతం చాలా తక్కువ ఉందని, ఆయా ప్రాంతాల్లో అటవీ ప్రాంతాన్ని విస్తరింపచేసేందుకు వ్యూహాత్మంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అందుకు గాను అటవీ ప్రాంతాలను పరిరక్షించడం, ఆక్రమణలను తొలగించడం, చట్టవ్యతిరేక కార్యక్రమాలను నియంత్రించడం తదితర చర్యలు చేపట్టేందుకు జిల్లా కలెక్టర్లు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది - మంత్రి కొలుసు పార్థసారథి



**మైలవరం,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గ కేంద్రంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హాల్ లో సోమవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశానికి సమాచార, పౌర సంబంధాల శాఖ మరియు గృహ నిర్మాణాల శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరు కావా ల్సి ఉంది. అయితే సమావేశానికి హాజరు కాలేక పోవడానికి కారణం తెలుపుతూ తమ సందేశాన్ని మెసేజ్ ద్వారా ఏపిఎంపిఏ రాష్ట్ర నాయకత్వానికి తెలియజేశారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జర్నలిస్టులకు మంత్రివర్యులు శుభాభినందనలు తెలియజేశారు. మైలవరంలో సోమవారం జరుగుతున్న జర్నలిస్టుల సమావేశానికి హాజరు కావలసి ఉన్నప్పటికీ అత్యవసరంగా ముఖ్యమంత్రి కలెక్టర్స్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయటం వలన నేను ఈసమావేశానికి ప్రత్యక్షంగా హాజరు కాలేకపోవటం జరిగింది. జర్నలిస్టు సోదరులు అన్యధ భావించవద్దని కోరారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం జర్నలిస్టు సోదరుల సంక్షేమా నికి కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే జర్నలిస్టు లకు హెల్త్ కార్డ్స్ మంజూరుకు చర్యలు తీసుకున్నామనీ,అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల మంజురు చేయడంతో పాటు గృహనిర్మాణం కూడా చేపట్టేందుకు ఇటీవల జరిగిన గృహ నిర్మాణ శాఖ సమీక్షా సమావేశం లో తగు నిర్యయం తీసుకోవటం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో జర్నలిస్టు సోదరులు అక్రిడిటేషన్ కోసం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నా రు.ఈ పర్యాయం ఏవిధమైన ఇబ్బంది లు లేకుండా అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్ మంజూరు చేసేందు కు కృషి చేస్తామని స్పష్టం చేశారు.సమాచార శాఖ మంత్రి గా నేను ఎప్పుడు జర్నలిస్టుల సంక్షేమానికి, వారి అభివృద్ధికి కృషిచేస్తానంటూ మంత్రి పార్థసారథి తమ సందేశంలో పేర్కొన్నా రు.

## సెక్యూరిటీ తగ్గించారంటూ హైకోర్టును ఆశ్రయించిన జగన్

● తనకు సీఎం హొదాలో ఇచ్చే భద్రత కావాలన్న జగన్

**అమరావతి,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** తనకు వ్యక్తిగత భద్రత తగ్గించారంటూ వైసీపీ అధినేత జగన్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తనకు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి సెక్యూరిటీని కొనసాగించేలా ఆదేశాలు ఇవ్వాలంటూ జగన్ పిటిషన్ దాఖలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏకపక్షంగా తన భద్రతను తొలగించిందని, తనను అంతమొందించే లక్ష్యంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని జగన్ తన పిటిషన్ లో ఆరోపించారు. తనకు ప్రాణహాని ఉన్న విషయాన్ని పరిశీలించకుండానే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం తగదని పేర్కొన్నారు. అయితే, జగన్ కు భద్రత తగ్గించారన్న వాదనలను పోలీసు శాఖ, రాష్ట్ర ప్రభుత్వం కొట్టిపారేశాయి. నిబంధన మేరకే జగన్ కు భద్రత కేటాయించామని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. జగన్ కు జడ్ ప్లస్ సెక్యూరిటీ కొనసాగుతుందని తెలిపాయి. ముఖ్యమంత్రి హొదాలో ఉన్నప్పుడు అదనంగా కల్పించే భద్రతనే ఇప్పుడు తగ్గించామని పోలీసు శాఖ వెల్లడించింది. జగన్ కు ఇప్పుడు సీఎం హొదా భద్రత ఇవ్వడం కుదరదని అధికారులు తేల్చిచెప్పారు. కాగా, జూన్ 3వ తేదీ నాటికి తనకు 900 మంది పోలీసులతో భద్రత ఉండేదని, ఇప్పుడు కూడా అదే భద్రత కావాలని జగన్ తరపు న్యాయ వాదులు పేర్కొన్నారు. జగన్ కు కేటాయించిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం కూడా సరిగా లేదని తెలిపారు.

## ఏపిఎంపిఏ ఎన్టీఆర్ జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

● జిల్లా అధ్యక్షుడిగా బొడ్డు విజయ్ బాబు






**మైలవరం,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్(ఏపిఎంపిఏ) ఎన్టీఆర్ జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది.ఏపిఎంపిఏ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడిగా ఆంధ్రజ్యోతి విలేకరి(మైలవరం టౌన్) బొడ్డు విజయ్ బాబు ను రాష్ట్ర నాయకత్వం ఏకగ్రీవం గా ఎన్నిక చేసింది.ఏపిఎంపిఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ ఆధ్వర్యంలో, రాష్ట్ర కార్యదర్శి యేమినేని వెంకటరమణ అధ్యక్షతన సోమవారం మైలవరం పట్టణంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హాలులో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశం అనంతరం ఎన్టీఆర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఏపిఎంపిఏ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షునిగా బొడ్డు విజయ్ బాబు ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా మరక గోపి,కోట సుభాష్, షేక్ హాఫీజ్ ఖాద్రి , ప్రధాన కార్యదర్శిగా కళ్యాణపు సూర్య ప్రకాష్ రావు, జాయింట్ సెక్రటరీగా వీసం సురేష్ బాబు,కోశాధికారిగా మల్లెల శ్రీనివాసరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి. వెంకటరత్నం ఎన్నికయ్యారు.వీరితో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులుగా తుపాకుల హరికృష్ణ (మైలవరం )పొన్న వంశీకృష్ణ (జగ్గయ్య పేట),శ్రీనివాసరావు(పెనుగంచిప్రోలు) తదితరులు ఎన్నికయ్యారు. నూతనంగా ఎంపికైన ఏపిఎంపిఏ కార్యవర్గానికి రాష్ట్ర అధ్యక్షు లు శ్రీరామ్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఒక్కరూ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని, జర్నలిస్టుల హక్కుల సాధనకై పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మన్నే సోమేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాఖమూరి మల్లికార్జునరావు,కోశాధికారి మత్తి శ్రీకాంత్,ఏపీఎంపిఏ విజయవాడ నగర అధ్యక్షులు తాళ్లూరి అనిల్ కుమార్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పసుపులేటి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి నా సహకారం ఎప్పుడూ ఉంటుంది

● సమాజంలో పత్రిక రంగాన్ని కొందరు దిగజారుస్తున్నారు ● యాజమాన్యాలతో పని లేకుండా సొంతగా ఛానల్స్ పెట్టి బ్లాక్ మెయిల్ చేస్తున్నారు

● మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ● మైలవరంలో ఏపీఎంపిఏ సర్వసభ్య సమావేశం విజయవంతం








**మైలవరం,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** జర్నలిస్టుల సంక్షేమానికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందనీ, అయితే సమాజంలో పత్రిక రంగాన్ని కొందరు దిగజారుస్తున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు.ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గ కేంద్రంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హాల్ లో సోమవారం ఏపీఎంపిఏ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆత్మీయ అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురాంతో పాటు మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్, మున్సిపల్ చైర్మన్ చిట్టిబాబు, ప్రముఖ సైకాలజిస్ట్ ప్రత్యూష సుబ్బారావు లు హాజరయ్యారు. ఏపిఎంపిఏ రాష్ట్ర కార్యదర్శి యేమినేని వెంకటరమ ణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఏపిఎంపిఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు మన్నే సోమేశ్వరరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాఖమూరి మల్లికార్జునరావు, కోశాధికారి మత్తి శ్రీకాంత్, జనసేన మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహన్ రావు (గాంధీ),సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా, ఏపీఎంపిఏ విజయవాడ నగర అధ్యక్షులు తాళ్లూరి అనిల్ కుమార్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పసుపులేటి చైతన్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు సమాజ హితం కోసం పనిచేయాలన్నారు. సమాజంలో పాత్రికేయులు పత్రికా రంగం విలువలు కాపాడాలని తెలిపారు పత్రికలు, రాజకీయాలు ఇలా అన్ని రంగాలలో విపరీతమైన దుందుడుకు తత్వం ఏర్పడిందన్నారు. సమాజంలో జరుగుతున్న లోటుపాట్లను ఎత్తి సోపాల్సిన పత్రిక రంగాన్ని కొందరు దిగజార్చడం బాధాకరమన్నారు. యాజమాన్యాలతో పని లేకుండా నేడు సొంతగా సోషల్ మీడియా,యూట్యూబ్ ఛానల్స్ ప్రింట్ చేయకుండా పి డి ఎఫ్ లు పెట్టి బ్లాక్ మెయిల్ లకు పాల్పడుతు న్నారని ఆరోపించారు. ఇలాంటివారిని ఏపీఎంపిఏ లో చేర్చుకోవద్దని, అసోసియేషన్ లో నిజమైన విలేకరులకే సభ్యత్వం కల్పించండని రాష్ట్ర నాయక త్వానికి సూచించారు.నేడు కుల, పార్టీల పరంగా పత్రికలు పుట్టుకొచ్చాయన్నారు మీడియాలో పెడధోరణినితో వ్యవహారిం చే జర్నలిస్టుల యూనియన్లు నియంత్రిం చాలన్నారు.ఈ విషయంలో తనను అన్యధా భావించవద్దన్నారు.తనను అపార్థం చేసుకోకుండా ఒక ఎమ్మెల్యే గా కాకుండా మీ సోదరునిలా భావించి వాస్తవాలను గ్రహించాలని విజ్ఞప్తి చేశారు.అయితే చాలా మంది పాత్రికేయులు అంకిత భావంతో పనిచేస్తున్నారని అభినందించారు.అన్ని రంగాల్లోను, అన్ని వర్గాలవారిని చైతన్య పరుస్తూ ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న పాత్రికేయులకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు.నిజాన్ని నిర్భయంగా చాటి చెప్పే మీడియా సోదరులకు అభినందనలు తెలిపారు. మైలవరం నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి,ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు,పాత్రికేయులు కలిసి పనిచేద్దామన్నారు. మైలవరంలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తానన్నారు.తాను చేయగలిగింది చెబుతాననీ,లేదంటే నా వల్ల కాదని చెబుతానని ఎమ్మెల్యే అన్నారు. జిల్లా అధ్యక్షుడిగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని నెట్టెం రఘురాం హామీ ఇచ్చారు.అక్కడ గాంధీ మాట్లాడుతూ గతంలో ఎంతో మంది పాత్రికేయులకు స్థలాలు ఇవ్వడం జరిగిందని, ఎన్డీఏ కోటమీ ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పని చేయనున్నట్లు వెల్లడించారు. జర్నలిస్టుల సమస్యలను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లను న్నట్లు అక్కల గాంధీ తెలియజేశారు.ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేతో పాటు ఆత్మీయ అతిథుల ను ఏపీఎంపిఏ రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్ ఆధ్వర్యంలో సంఘ నాయకు లు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరిం చారు.ఈ సమావేశంలో మైలవరం ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు,జిల్లా నలుమూ లల నుంచి ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా పాత్రికేయ తదితరులు పాల్గొన్నారు.


NOTICE
IN THE HON'BLE COURT OF THE VII ADDL SENIOR CIVIL JUDGE: AT VIJAYAWADA
I.A.NO.165/2024
IN
A.S.NO.230/2015
Between :
Movva Siva Nageswara Rao ... Petitioner
AND
G.Santha Kumari and another ... Respondents
To
7 TH Respondent : Gajala Alam, W/o Mohammad Ahasan Reza,Muslim, Aged about 50 years, Resident of Door No.6-1-5/Q No.1/DGP Complex, Lakdikapul, Beside DGP Office, Nampally, Hyderabad-500004
The above named Petitioner filed a petition in the above Appeal Suit against the Respondents for the Hon'ble court pleased to implead the proposed respondents 3 to 9 as respondents 3to9 in the appeal proceedings and for other reliefs and the said petition was posted to 09-08-2024 for your appearance. You have to attend at 10.30 AM on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above petition willbe decided setting you exparte.
(By Order of the Court)
CH.AJAY KUMAR,
Advocate
Jadagamvari Street
Suryaraopet, Vijayawada-2
Ph: 2432345; 9848128444

## వార్తాప్రభ - పంచాంగం

**6-8-2024 మంగళవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : విధియ సా.7.53 వరకు
నక్షత్రం : మాఘ సా.5.44 వరకు
వర్జ్యం : ఉ.6.19 వరకు రా.2.40ల 4.27 వరకు
దుర్ముహూర్తం : ప.8.18 నుండి 9.09 వరకు
రా.11.01-11.52 వరకు
రాహుకాలం : ప.3.20 - 4.56 వరకు
మంచి సమయం : లేదు
సూర్యోదయం : 5.45కి
సూర్యాస్తమయం : 6.32కి



వార్తాప్రభ తెలుగు దినపత్రిక క్లాసిఫైడ్స్
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
మరిన్ని వివరాలకు :
9347993188, 9666568661
● అమ్మకం
● అద్దెకు
● కంప్యూటర్
● ఫర్నీచర్స్
● స్థలం
● ఆటోమొబైల్స్
● కావలెను
● సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..**ఈ రాశి వారు ఈరోజు కొన్ని ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉద్యోగులు మీరు కార్యాలయంలో జాగ్రత్తగా పని చేయాలి. లేకపోతే మీ శత్రువులు మీకు హాని కలిగించడానికి ప్రయత్నించొచ్చు.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వివాహితులు తమ పిల్లల పురోగతిని చూసి సంతోషిస్తారు. దీంతో మీ మనసులో ఆనందంగా ఉంటుంది. మీ కుటుంబ వాతావరణం కూడా ప్రశాంతంగా ఉంటుంది. వ్యాపారులు ఈరోజు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటారు.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబ సభ్యులతో చాలా బిజీగా ఉంటారు. అయితే కొన్ని అనవసర ఆందోళనలు ఉంటాయి. ఈరోజు మీ జీవిత భాగస్వామిని ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. వ్యాపారంలో కొత్త టెక్నాలజీని అవలంబించడం ద్వారా, మీ వ్యాపారాన్ని పతాక స్థాయికి తీసుకెళతారు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చట్టపరమైన విషయాలలో విజయం కోసం కొన్ని ప్రయత్నాలు చేస్తారు. ఈరోజు బంధుమిత్రుల సహకారంతో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు ప్రయత్నించి విజయం సాధిస్తారు..

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు తమ అనుభవంతో సమస్యలన్నీ పరిష్కరించుకునే అవకాశం ఉంది. ఈరోజు మీ కుటుంబ వాతావరణం అస్తవ్యస్తంగా ఉండొచ్చు. ఎందుకంటే కుటుంబసభ్యుల మధ్య అభిప్రాయ లోపం కారణంగా సంఘర్షణ పరిస్థితులు ఉండొచ్చు.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులకు ప్రతికూల ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. విదేశాల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు ఈ సమయం కొన్ని ఆటంకాలు వచ్చే అవకాశం ఉంది. పూర్వీకుల ఆస్తికి సంబంధించిన పనులు ప్రస్తుతానికి ఆపేయడం మంచిది.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో రాజకీయాలతో సంబంధం ఉండే వారికి సానుకూల ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. మీరు ఏదైనా కొత్త నిర్మాణాలు చేపట్టే అవకాశం ఉంది. సాయంత్రం మీరు కొన్ని శుభవార్తలు వింటారు. మీ మనసులో సంతోషంగా ఉంటుంది.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు తాము చేసే పనిలో మెరుగైన ఫలితాలొస్తాయి. నిపుణుల సలహా మీకు ఉపయోగకరంగా ఉంటుంది. ఈరోజు మీ తల్లి ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రోజువారీ ఖర్చులు సులభంగా కవర్ చేయబడతాయి.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఆకస్మిక సంపదను పొందే అవకాశాలు ఉన్నాయి. మీరు పూర్వీకుల ఆస్తి నుండి కూడా ప్రయోజనం పొందొచ్చు. ఈరోజు మీ బంధువులతో విభేదాలు ఉండొచ్చు. ఈ సమయంలో జాగ్రత్తగా ఉండాలి.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులకు అనేక రంగాల్లో పురోగతి లభిస్తుంది. మీరు కుటుంబంలోని చిన్న సభ్యులతో మంచి సమయాన్ని గడుపుతారు. మీరు మానసిక ప్రశాంతతను పొందుతారు. సామాజిక సేవకు సహకారం తక్కువగా ఉంటుంది.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఉన్నత విద్యకు సంబంధించి శుభవార్తలు వింటారు. మీ ఆర్థిక సమస్యలు నేటితో ముగిసే అవకాశం ఉంది. అర్హులైన వ్యక్తుల నుండి మంచి వివాహ ప్రతిపాదనలు వస్తాయి.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులకు అడ్డంకులన్నీ తొలగిపోతాయి. సామాజిక రంగంలో మీకు గౌరవం లభిస్తుంది. మీ కీర్తి ప్రతిచోటా వ్యాపిస్తుంది. ఈరోజు దేశీయ స్థాయిలో కొన్ని శుభ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## లోకేష్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షునికి ఘన సన్మానం..





**కాకినాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు ను పిఆర్టియూ నేతలు ఘనంగా సన్మానించారు. ఫౌండేషన్ ఏర్పరచిన అన్న జనార్ధన్ కేరేజ్ ద్వారా నిరంతరం సేవకార్యక్రమాలు నిర్వహిస్తున్న ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు సేవా స్ఫూర్తిని గుర్తించి ఈ సన్మానం చేశారు. పిఆర్టియు జిల్లా ఆధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో యంగ్ మైండ్స్ కాకినాడ కార్యాలయంలో చింతాడ ప్రదీపకుమార్ ,వాకాడ వెంకటరమణ, రామకృష్ణ, కృష్ణ కుమార్, ఏడుకొండలు మాట్లాడుతూ అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజీ ద్వారా 788 రోజులు పేదలకు నిరంతరాయంగా భోజన వసతి కల్పిస్తున్నందుకు సుబ్బును ప్రత్యేకంగా అభినందించారు. 2014 నుంచి నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ద్వారా అన్న,వస్త్ర,బాలిక విద్యా తోడ్పాటు,పేద మహిళలకు కుట్టుమిషన్లు,దివ్యాంగులకు ట్రైసైకిల్,పింఛన్లు పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు నిర్వహి స్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మాట్లాడుతూ అనేక సేవా కార్యక్ర మాలు ద్వారా ప్రజా సేవకే అంకితమైన సుబ్బు పలువురికి ఆదర్శమన్నారు. గత ప్రభుత్వంలో ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేశారని సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అండగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక సుబ్బు మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే విద్యాభివృద్ధి నేర్పించేది గురువులని,వారితో సన్మానం అందుకోవడం సంతోషం కలిగించిందన్నారు. ప్రెసిడెంట్ బండి నూకరాజు, వీరభద్ర రావు,ఫౌండేషన్ సభ్యులు ఆధ్యాపకుల పాల్గొన్నారు.

## చెరువును పరిశీలించిన ఎంఎల్ఏ



**నర్సాపురం,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** నర్సాపురం మండలం తూర్పుతాళ్ళు గ్రామం, కరింశెట్టిపాలెం లో గల మంచినీటి కుళాయి చెరువును నర్సాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ పరిశీలించారు. ఇటీవల కాలంలో గ్రామస్తుల నుండి మంచినీటి సరఫరాపై, ప్రజలు తమ గోడును ఎమ్మెల్యే నాయకర్ వద్ద వినపించడంతో, సోమవారం ఆర్.డబ్ల్యూ. ఎస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులతో కలిసి ఎమ్మెల్యే నాయకర్ కుళాయి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడకు చేరుకున్న ప్రజలు, మంచినీటి చెరువులో వాటర్ లెవెల్ సరిగా లేకపోవడంతో ఉప్పు నీరు వస్తుందని, చెరువు పూడిక తీయాలని, మంచినీటి సరఫరా సరిగా ఉండటంలేదంటూ, అనేక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ, నర్సాపురం నియోజకవర్గంలో మంచినీటి సమస్య అధికంగా ఉందని, ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, త్వరలో గ్రామంలో మంచినీటి సరఫరాను మెరుగు పరుస్తామని, సుమారు 12ఎకరాలు లోపల వైశాల్యం గల కుళాయి చెరువును ఆదినీకరిస్తామని తెలిపారు. త్వరలో ర్యాపిడ్ సాండ్ ఫిల్టర్ లను అందుబాటులోకి తెస్తామని, దీని ద్వారా ఈ చెరువుకు సంబంధించిన ఐదు గ్రామాల ప్రజలకు, తప్పనిసరిగా పూర్తి స్థాయిలో శుభ్రపరచిన త్రాగు నీరు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీనికి సంబంధిచిన పనులను త్వరగా పూర్తి చేయాలని, సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్. డబ్ల్యూ.ఎస్.జె.ఇ. టి.లోకేష్, ఆకన చంద్రశేఖర్, వలవల నాని,బొక్క రాధాకృష్ణ, బందెల రవీంద్ర, గంట కృష్ణ, వాతాడి ఉమ, కడలి పద్మారావు, ఒడుగు ఏసుబాబు, బళ్ళ హనుమంతు, పులపర్తి రాంబాబు, పులపర్తి సత్య నారాయణ, వలవల మురళి, నడిపూడి కృష్ణ, పుచ్చకాయాల తిరుపతమ్మ, మైల శివ, వడ్డి ఆదినారాయణ, కడలి నాగేశ్వరారావు, నాగరాజు మరియు జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, తూర్పుతాళ్ళు గ్రామ ప్రజలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


పోతిన కుమార్

సెల్ : 6300148993
9014094388
విజయ మిల్క్ పార్లర్
కుమార్ మిల్క్
విన్నకోటవారి చౌక్, విజయవాడ-1
మా వద్ద విజయవారి పాలు, పాల పదార్థములు ఆర్డరుపై సప్లయి చేయబడును.
డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు



## అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైతే చర్యలు

● ఐదో సర్కిల్ పరిధిలో మస్తర్ పరిశీలించిన కమిషనర్ భావన





**కాకినాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైతే చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ భావన అన్నారు. పారిశుధ్య పనుల తనిఖీల్లో భాగంగా సోమవారం ఉదయం ఐదున్నర గంటలకు ఆమె నగరంలోని ఐదో సర్కిల్ పరిధిలోని మస్తర్‌ను పరిశీలించారు. అనంతరం ఏటిమొగ వెహికల్ యార్డ్, గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఐదో సర్కిల్ పరిధిలో సిబ్బంది సమయానికి విధులకు హాజరవుతున్నదీ లేనిదీ రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఎంత మంది వస్తున్నారు. ఎంతమంది రావాలి? విధులకు ఎంత మంది గైర్హాజరవుతున్నదీ వంటి వివరాలను తనిఖీ చేశారు. అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఏటిమొగ వెహికల్‌యార్డులో మొత్తం ఎన్ని వాహనాలు ఉన్నాయి. అవి ఎప్పుడెప్పుడు వెళుతున్నాయి? వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు, ఎంహెచ్ఓ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన




**అమలాపురం,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** ఎస్సీ ఎస్టీలను వర్గీకరణ చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లాలోని ఉప్పలగుప్తం మండలం మాల మహానాడు జేఏసీ కార్యకర్తలు నిరసన తెలిపారు. 341 ఆర్టికల్ ప్రకారం 2004వ సంవత్సరంలో ఎస్సీ,ఎస్టీ లను వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని మూడు బై నాలుగు వంతు మెజార్టీ పార్లమెంట్ సభ్యుల ఆమోదంతో పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి రాష్ట్రపతి ఆమోదంతోనే దీన్ని అమలు చేయడం సాధ్యమవుతుందని ఐదుగురు సభ్యుల ధర్మాసనం 2004లో తీర్పు చెప్పిందన్నారు.కానీ నేడు ఏడుగురు సభ్యుల ధర్మాసనం వర్గీకరణ చేసే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించడం ఎంతవరకు సమంజసం అని మాల మహానాడు జేఏసీ తరపున కార్యకర్తలు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రాణాలు అర్పించిఐన వర్గీకరణ జరగకుండా చూస్తామని మాలమహానాడు కార్యకర్తలు నినాదాలు చేసారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం గతంలో హైదరాబాద్ పార్టీ ప్రచారసభలో ప్రధానమంత్రి మోడీ మంద కృష్ణ మాదిగకి వర్గీకరణ జరిగేలా చూస్తానని మీటింగ్లో హామీ ఇవ్వడం పట్ల మోడీని పలువురు నాయకులు దయ్యబట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా 1997లో హైదరాబాదులో మాలల వర్గీకరణ జరగకుండా అప్పటి పివి రావు నేతృత్వంలో ఐదు లక్షల పైగా మాల మహానాడు నాయకులతో ధర్నా చేపట్టిన సందర్భంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్రాలతో తొక్కించి ఉద్యమాన్ని అణచివేసే క్రమంలోమరణించిన మాల మృతవీరులను గుర్తు చేసుకుంటూ సుప్రీంకోర్టు తీర్పుకు నిరసన తెలియజేయడానికి ఉప్పలగుప్తం మండలం నుండి అధిక సంఖ్యలో ఈ నెల 11వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2-30నిలకు అమలాపురం రావాలని మాల మహానాడు జేఏసీ తరపున కోరారు. డా.బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఫిల్ వేయడానికి మాలమహానాడు జేఏసీ సిద్ధంగా ఉందని నాయకులు తెలియజేశారు.తదుపరి మండల రెవిన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించారు. కుంచే బాబులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా మాల మహానాడు అధ్యక్షులు జల్లి శ్రీనివాస్, పెయ్యల పరశురాముడు, చింతా రామకృష్ణ, అయితాబత్తుల ఉమామహేశ్వరావు, కొంకి వెంకట బాబ్జి, పెట్టా అప్పారావు, పెయ్యల రాజ్ కుమార్ ,తాళ్ల లలిత,రవి ,జొన్నాడ చిన్ని ,దేవరపల్లి రాంబాబు, పోల్నాటి వెంకటేశ్వరరావు, అయితాబత్తుల సువర్ణ రాజు, వస్కా మల్లేశ్వరరావు, పెయ్యల కొండ ధోనిపాటి అశోక్ చక్రవర్తి గెద్దాడ బుద్ధరాజ్, మెండి డేవిడ్ రాజ్ ,పండు సత్యనారాయణ ,సాపే రమేష్ పోలీనాటి భీమేష్ ,గిడ్ల రమేష్, రేవు రాజేష్ ,తాళ్ల శ్రీను, పెయ్యల రమణ, బడుగు రాజు, నడింపల్లి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడిని పరామర్శించిన వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుట్టా రేణుక



**ఎమ్మిగనూరు,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు మండలం బనవాసి పంచాయతీ పరమాన్ దొడ్డి గ్రామంలో టిడిపి నాయకుల దాడిలో గాయపడిన వైయస్ఆర్ సీపీ నాయకుడు గొల్ల వెంకటేష్ ని పరామర్శించి దాడి జరిగిన వివరాలు అడిగి తెలుసుకొని, అన్ని విధాలుగా పార్టీ తరఫున అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బి.ఆర్ బసిరెడ్డి, బనవాసి నల్లారెడ్డి, పరమాన్ దొడ్డి నాయకులు గొల్ల లక్ష్మీనారాయణ, జి రంగన్న, జి నర్సప్ప, బోయ హనుమన్న, చాకలి గోవిందు, గొల్ల నాగప్ప, గొల్ల సిరంజి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మైలవరం తహాశీల్దార్ గా బాలకృష్ణారెడ్డి



**మైలవరం,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,మైలవరం మండల తహాశీల్దార్(మండల మేజిస్ట్రేట్)గా జి.బాలకృష్ణారెడ్డి సోమవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు.గంపలగూడెం మండలం తహాశీల్దార్ గా విధులు నిర్వహిస్తూ సాధారణ ఎన్నికల్లో భాగంగా అక్కడ నుంచి ఇతర జిల్లాకు బదిలీఅయిన బాలకృష్ణారెడ్డి ని రెవిన్యూ శాఖ ఉన్నత అధికారులు మైలవరం మండల తహాశీల్దార్ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.సోమవారం బాధ్యతలు చేపట్టిన తహాశీల్దార్ బాలకృష్ణారెడ్డి ని కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకం గా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



Satish : 8019483304 - Ranga : 9247284050
దివ్యసాయి ఎలక్ట్రికల్స్
DIVYASAI ELECTRICALS
WHOLESALE & RETAIL ELECTRICAL GOODS
Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001
VIHAN GM legrand FINECAB


## పింఛనుదారుల సంక్షేమానికి కృషి : రూరల్ ఎమ్మెల్యే పంతం



**కాకినాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)అన్నారు. ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెలవారీ సమావేశం సోమవారం స్థానిక అర్బన్ ఎమ్మార్వో కార్యాలయంలోని పెన్షనర్స్ భవనంలో అధ్యక్షుడు కె.పద్మనాభం అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నానాజీని సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. పింఛనుదారుల సంక్షేమ పథకం బాండ్లను ప్రీమియందారులకు అందించారు. అలాగే పింఛను దారుల జీవనజ్యోతి డీఎస్ నకారా విగ్రహం ఏర్పాటుకు తీర్మానం చేశారు. పెన్షనర్లకు ఉపయుక్తమైన పలు పథకాలను వివరించారు. పలువురు వైద్యులు ఆరోగ్య సమస్యలపై సోదాహరణంగా వివరించారు. అలాగే సంఘ భవన అభివృద్ధికి పలువురు విరాళాలు అందించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ కు సేవా పురస్కారాలు



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** గ్రామీణ ప్రాంత ప్రజలకు విద్య వైద్యం విషయాల్లో సేవలు అందించినందుకు గాను హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ కు సేవా పురస్కారాలు లభించాయి. హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ కార్యవర్గానికి విజయవాడలో జరిగిన మహదేవ్ అవార్డ్స్ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ శంకర్ గుప్తా పురస్కారాలను అందజేశారు. ఉత్తమ అధ్యక్షుడు చలసాని వెంకటేశ్వరరావు ఉత్తమ కార్యదర్శి అక్కినేని రాఘవేంద్రరావు,ఉత్తమ కోశాధికారి కల్లేపల్లి నారాయణ రావు ఈ పురస్కారాలను అందుకున్నారు. రీజనల్ చైర్మన్ నందిగం స్వామి, కార్యదర్శిగా అక్కినేని శ్రీనివాస్ ఫణీంద్ర కు ప్రత్యేక పురస్కారాలు అందజేశారు. పురస్కార్ గ్రహీతలను లయన్స్ క్లబ్ సభ్యులు నండూరి శర్మ, తుమ్మల నారాయణరావు, తమిరి రమేష్ తదితరులు అభినందించారు.

## కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్ లో జరిగిన అవినీతిపై నిగ్గు తేల్చండి

● సీనియర్ జర్నలిస్టు,జనసేన చినబాబు కమిషనర్ కు వినతి..

● కూటమి నాయకులకు ప్రజలు అండగా ఉండాలని విన్నపం




**కాకినాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు చేసిన ప్రజా సొమ్ము దోపిడీ పై అలుపెరుగని పోరాటం చేస్తూ, ప్రజల సొమ్మును దోచిన వారి భరతం పడుతున్న సిటీ వనమాడి కొండబాబు,రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ బాటలో తెలుగు దేశం, జనసేన పార్టీ నాయకులు వారితో ముందుకు సాగాలని సీనియర్ జర్నలిస్టు, జనసేన సేవకుడు చినబాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన" ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమంలో ఆయన మున్సిపల్ కమిషనర్ భావన ని కలిసి కార్పొరేషన్ లో వివిధ విభాగాల్లో కొందరు అధికారులు చేస్తున్న అవినీతి కార్యక్రమాలపై ఒక వినతిపత్రం ఇచ్చారు. ఈ అక్రమాల పై తగు విచారణ చేసి సంబంధిత అధికారుల పై శాఖ పరమైన చర్యలు చేపట్టాలని కోరారు.కమిషనర్ స్పందించి తప్పక ఆయా శాఖలపై పర్యవేక్షణ చేసి తప్పులు జరిగితే తప్పక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా జనసేన చినబాబు మాట్లాడుతూ దీర్ఘకాలం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వివిధ విభాగాల్లో చాలామంది అధికారులు,సిబ్బంది ప్రజలకు అనేక రకాల సేవలు అందిస్తూ, సిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని వారికి ప్రత్యేక అభినందలు తెలియజేస్తున్నాని.. కాని కొందరు అధికారులు, సిబ్బంది ఏ పార్టీ అధికారం లో ఆపార్టీ నాయకుల పోద్బలంతో తమ అవినీతి సామ్రాజ్యాన్ని పదిలపర్చుకుంటూ...వారు అవినీతిని కొనసాగిస్తున్నారు. ఇటువంటి వారిపై సిటీ శాసన సభ్యులు కొండబాబు ప్రత్యేక దృష్టి పెట్టి వారికి తగు బుద్ధి చెప్పేలా చర్యలు చేపట్టనున్నారు. ప్రజలకు పలు సేవలు అందించవలసిన అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించు కొక తప్పదని,కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎక్కడ అవినీతికి తావు లేకుండా ,ప్రజల సంక్షేమం,అభివృద్ధి తో పరిపాలన సాగించాలని ఆశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ముందుకు సాగుతున్నారని, వారి ఆశయం సాధన కోసం సాగుతున్న సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు,రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కి, ప్రజలు అండగా ఉండాలని సీనియర్ జర్నలిస్టు, జనసేన చినబాబు కోరారు.

## సిపిఎస్ ఉద్యోగులకు నగదుగా చెల్లించాల్సిన డి.ఏ. ఎరియర్స్ ను వెంటనే చెల్లించాలి.

● జూన్ లో వెలువడిన హైకోర్టు తీర్పు ను రాష్ట్రంలో ఉన్న సిపిఎస్ ఉద్యోగులందరికీ వర్తింపచేయాలి. ● ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**విజయవాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన డి.ఎ.ఎరియ ర్స్ 2018 నుండి పెండింగ్ లో ఉన్నాయని ,దీనిపై సెక్రటేరియట్ సిపిఎస్ ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించగా నాలుగు వారాల్లోగా డీఏ ఎరియర్ లను సంబంధిత ఉద్యోగులకు చెల్లించాలని తీర్పు వచ్చిందని దీని దృష్ట్యా రాష్ట్రంలో ఉన్న సిపిఎస్ ఉద్యోగులందరికీ 90 శాతం నగదుగా రావాల్సిన డిఏ ఎరియర్ను వెంటనే చెల్లించేలా తగు ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే సి ఎఫ్ ఎం ఎస్ నంబర్లు ఎలాటైనా డిఏలకు నగదును ట్రెజరీ శాఖవెంటనే చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలని మిగిలిన ఎరియర్స్ ను నిర్ణీత గడువులోగా చెల్లించాలా చర్యలు తీసుకోవాలని నవ్యాం ధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాసరావులు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో సిపిఎస్ ఉద్యోగులు అటు పెన్షన్ రాక ఇటు కేంద్ర ప్రభుత్వం పెంచిన మ్యాచింగ్ గ్రాంట్ 14 శాతం పెంచక తీవ్రంగా నష్టపోతున్నారని, 2018 నుండి నగదు రూపంలో దాదాపు ప్రతి సిపిఎస్ ఉద్యోగికి రెండు లక్షల పైనే ప్రభుత్వం బకాయి పడిన విషయాన్ని గమనంలోకి తీసుకొని తక్షణ ఉపశమనం కింద డి.ఏ.ఎరియర్లను వెంటనే చెల్లించేలా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# భరతమాత సేవలో "ఆస్ట్రేలియా రాజా బాబు"!!

■ అనాధ పిల్లల కోసం 75 కేజీల రైస్ స్పాన్సర్ ■ "పుణ్యం గిఫ్ట్"గా ఇచ్చిన బాల్యమిత్రులు పోచం ■ పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడం ప్రశంసనీయం ■ కందుల సంధ్యారాణి, బిజెపి నేత



**పెద్దపల్లి/ రామగుండం : ఆగస్టు 5(వార్తాప్రభ ప్రతినిధి)** భరతమాత సేవలో "ఆస్ట్రేలియా రాజా బాబు". అనాధ పిల్లల కోసం 75 కేజీల రైస్ స్పాన్సర్. పూర్తి వివరాల్లోకి వెళితే.... రామగుండం ప్రాంతంలో పుట్టి పెరిగి ఆస్ట్రేలియాలో స్థిరపడ్డ భాగ్యనగరపు రాజాబాబు తన పుట్టినరోజు సందర్భంగా రామగుండంలోని తబిత అనాధ ఆశ్రమం పిల్లలకు 75 కేజీల రైస్ స్పాన్సర్ చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని తన బాల్యమిత్రుడు కందుల పోచం ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా తన బాల్య మిత్రులు అందరూ కలిసి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సేవా కార్యక్రమానికి రామగుండం భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి హాజరై మాట్లాడుతూ...... పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడం ప్రశంసనీయం అని కొనియాడారు. పుట్టిన ప్రాంతానికి, సమాజానికి సేవ చేయాలనే దృఢ సంకల్పం కలిగి ఉన్న బాల్యమిత్రుడు గొప్ప గొప్ప సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుండడం అభినందనీయమని, హర్షనీయమని ప్రశంసించారు. ఈ సేవా కార్యక్రమంలో రాజాబాబు బాల్య మిత్రులు మహమ్మద్ సలీం, సత్యనారాయణ, రాజనర్సయ్య, నర్సింగరావు, రవీందర్ రావు, మల్లేశం, జోసెఫ్, శేషు, సారయ్య, కుమార్, శ్రీకాంత్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# స్కేటింగులో మెరిసిన ఐఎంఎస్ స్టూడెంట్స్!!

గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించిన స్కేటర్స్ కోచ్ కృష్ణమూర్తి శిక్షణలో రాటు తేలుతున్న డైమండ్స్



**పెద్దపల్లి/ రామగుండం: ఆగస్టు 5 (వార్తాప్రభ ప్రతినిధి)**నాలుగవ తేదీ ఆదివారం హైదరాబాదులో జరిగిన రోల్ స్కేటింగ్ కాంపిటీషన్లో బసంత నగర్ ప్రాంతానికి చెందిన ఐఎంఎస్ స్టూడెంట్స్ మెరిసారు. పోటీలలో విజేతలుగా నిలిచి గోల్డ్( ఎం.వర్షిత్), సిల్వర్(హేమంత్ సాయి, ఎం.చరణ్ ), బ్రాంజ్( గౌతమ్ రిషి, ఎం.రిత్విక్) మెడల్స్ సాధించినారు స్కేటర్స్. ఈ విషయాన్ని కోచ్ కృష్ణమూర్తి ప్రకటనలో వెల్లడించారు. విజేతలుగా గెలుపొందిన స్కేటర్స్ తల్లిదండ్రులు, బసంత నగర్ ప్రాంత ప్రజలు, రోల్స్ కేటింగ్ క్రీడ అభిమానులు కోచ్ కృష్ణమూర్తి అందిస్తున్న శిక్షణలో ఈ ప్రాంత స్కేటర్స్ రాటుదేలుతూ డైమండ్లుగా నిలుస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. విజేతలుగా నిలిచిన స్టేటర్లను ఐఎంఎస్ ప్రిన్సిపల్ మహేంద్ర అభినందించి బహుమతులను ప్రధానం చేశారు.

# ప్రజారోగ్యం కోసం స్వచ్ఛదనం.. పచ్చదనం!!

■ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తత అవసరం ■ ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ■ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్, 11వ డివిజన్ కార్పొరేటర్



**పెద్దపల్లి / గోదావరిఖని: ఆగస్టు 5 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రజారోగ్యం కోసం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినదని హర్షం వ్యక్తం చేశారు రామగుండం నగరపాలక సంస్థ 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్. ఈ మేరకు సోమవారం డివిజన్ పరిధిలో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు కార్పొరేటర్. ఈ సందర్భంగా డివిజన్లోని ప్రతి ఇంటికి వెళ్లి కార్యక్రమాన్ని ఉద్దేశించి పలు సూచనలను ప్రజలకు తెలియజేశారు కార్పొరేటర్. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తత అవసరం అని తెలిపారు. కూలర్లలో, డ్రమ్ములలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఈగలు, దోమలు రాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి జ్వరాలు ప్రబలకుండా ఇంటితో పాటు పరిసరాలను సైతం శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటరుతో పాటుగా, డివిజన్ సూపర్వైజర్, వార్డ్ ఆఫీసర్ రిసోర్స్ పర్సన్, అంగన్వాడీ టీచర్లు, పారిశుద్ధ కార్మికులు, అధిక సంఖ్యలో మహిళలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## "ప్రతి ఒక్కరూ చెట్లను పెంచండి పరిసరాలను పరిశుభ్రంగా వుంచండి." -ఎమ్మెల్యే మందుల సామ్వేల్



**అడ్డ గూడూరు : ఆగస్టు 5 (వార్తా ప్రభ)** అడ్డగూడూర్ ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాలి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తుంగతుర్తి శాసన సభ్యులు ఎమ్మెల్యే మందుల సామల్ అన్నారు.సోమవారం అడ్డగూడూర్ మండలం పరిధిలోనీ డి రేపాక గ్రామంలో స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కను నాటారు.అనంతరం వారు మాట్లాడుతూ : పర్యావరణాన్ని రక్షిద్దాం మన కోసం కాదు రేపటి తరానికి బంగారు బాటలు వేద్దాం అని అన్నారు. ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శేషగిరిరావు, స్పెషల్ ఆఫీసర్ కృష్ణ ,ఎం.పి.డి.ఒ శంకర్ , ఏ.పి.ఎం ప్రేమలత , పంచాయతీ కార్యదర్శి వెంకన్న , పాఠశాల ఉపాధ్యాయులు ,అంగన్ వాడి టీచర్లు , అధికారులు ,ప్రజా ప్రతినిధులు , కాంగ్రెస్ నాయకులు, లింగాల నర్సిరెడ్డి, పరశురాములు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "ఎన్నికలు ఎప్పుడు జరిగిన కాంగ్రెస్ దే విజయం" ఎమ్మెల్యే మందుల సామేలు



**అడ్డగూడూర్: ఆగస్టు4 (వార్త ప్రభ)** అడ్డగూడూర్ మండల పరిధిలోని లక్ష్మీదేవి కాల్వవ గ్రామంలో మందుల సామేలు . ఆదివారం గ్రామానికి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను గెలిచిన వెంటనే ఈ ఊరుకు 20 లక్షల సీసీ రోడ్లకు , గట్టుసింగారం రోడ్డుకు మొరం పోయుటకు మూడున్నర లక్షలు నిధులు మంజూరు చేసిన గ్రామ అభివృద్ధి కి, ప్రజలకు ఆపదలో అందుబాటులో ఉంటానన్నారు , నా ఊరు వక్కన ఊరు అభివృద్ధి కి సహకరిస్తామన్నారు. నేనే గెలవకపోతే బిక్కేరువాగులో ఇసుకంతా లూటీచేసేవారేనని ఈప్రాంతం ఎడారిగా మారేదని పంటలు వేసుకోలేని పరిస్థితి ఏర్పడేదని ఆవేదన వ్యక్తంచేశారు. అందుకే నన్ను ఆదరించి మీ గ్రామంనుండి మెజారిటీ ఇచ్చినందుకు గ్రామస్తులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల విజ్ఞప్తి మేరకు లక్ష్మీదేవికాల్వ నుండి గట్టుసింగారం రోడ్డుకు బీటీ చేయుటకు , సబ్బు గూడం రోడ్డుకు కంకర , మర్లపాయ రోడ్డు పార్మేషన్ , ఎస్సీ కమ్యూనిటీ హాల్ పూర్తి చేయుటకు , స్మశాన వాటిక వరకు సిసి రోడ్డు, గ్రామపంచాయతీ కార్యాలయంకు అదనపు గదులు, గ్రంథాలయ నిర్మాణానికి , చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటు నిర్మాణానికి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ ఆగస్టు 15 లోపు రెండు లక్షల వరకు పూర్తి కాబోతుందని ఈ ప్రభుత్వం రైతు పక్షపాతి అని అన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు నల్లమాద దేవయ్య కుటుంబానితో పాటు చౌల్లరామారం గ్రామానికి చెందిన రాముకు అందజేశారు. తదనంతరం గ్రామానికి చెందిన బండి మహంకాళి, పనుమటి పెద్ద రామ నర్సమ్మ ఇటీవల మరణించగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి , బాధిత కుటుంబ సభ్యులకు 5000 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా విలేకరులు ఈరోజు ఫ్రెండ్ షిప్ డే ఈ గ్రామంలో మీకు స్నేహితులు ఎవరని అడుగగా నాకు మంచి మిత్రుడు మారోజు మల్లయ్య అని తెలిపారు. తొలుత గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టారు. కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గజమాలతో ఘనంగా సన్మానించి ,ఘనస్వాగతం పలికారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పోలెబోయిన లింగయ్య యాదవ్, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి , కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నిమ్మనగోటి జోజి, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు దామెర్ల వీరయ్య , కన్నెబోయిన గంగరాజు , బొమ్మగాని భద్రయ్య, అక్కనపల్లి నర్సయ్య, పొన్నాల భాస్కర్ , మాధ వెంకన్న , అక్కనపల్లి నాగరాజు , పొన్నాల వీరయ్య,పొన్నాల వెంకన్న, కంచుగట్ల వీరభద్రి, ఆకారపు వెంకన్న, నీలగిరి అంతయ్య, దామెర్ల సైదులు, దామెర్ల పిచ్చయ్య, కన్నెబోయిన లింగమల్లు , ఆటో నర్సయ్య , పొన్నాల మహేష్, బాసాని చిరంజీవి, బొమ్మగాని రమేష్, అక్కనపల్లి సతీష్,నీలగిరి శ్రీను,బండి మధు ,బండి యాదయ్య, నల్లమాద సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని వెంచర్లు అమాయకులను మోసగిస్తున్న రియాల్టర్లు

■ పట్టించుకోని మునిసిపల్ అధికారులు ■ మున్సిపల్ లో ఇల్లు నిర్మాణాలకు అనుమతులు రాక తప్పని తిప్పలు ■ అక్రమ వెంచర్ల లో కొనుగోలు అమ్మకాలు చేసేవాళ్లు ప్రభుత్వ ఉపాధ్యాయులై ఉండడం హాస్యాస్పదం ■ రియాల్టర్లకు కొమ్ముకాస్తున్న మున్సిపల్ అధికారులు బై నెంబర్లతో రిజిస్ట్రేషన్లు



**తొర్రూర్ ఆగస్టు 5(వార్తా ప్రభ)** ఇల్లు కట్టుకోవాలనే సామాన్యులను ఆకాంక్షలను ఆసరాగా చేసుకుంటున్న రియల్టర్లు నిండా ముంచేస్తున్నారు. ఎలాంటి అనుమతుల్లేని వ్యవసాయ భూములను ప్లాట్లుగా అమ్ముతున్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ పరిధిలో ఉన్న విద్యానగర్ కాలనీ,సర్వి నగర్ కాలనీ, కంటయపాలెం రోడ్డు,పాలకేంద్రం దగ్గర హనుమాన్ నగర్ కాలనీ,పి ఎస్ ఆర్ స్కూల్ పక్కన కొకొల్లలుగా నాన్ లే అవుట్ వెంచర్లుగా వెలిశాయి. తాజాగా తొర్రూరు పట్టణ కేంద్రానికి అత్యంత చేరువలో ఉన్న నితిన్ భవన్ వెనుక పరిధిలో ఓ భారీ నాన్ లే అవుట్ వెలిసింది. తొర్రూరు పట్టణ పరిధిలో పలుచోట్ల కొన్ని ఎకరాల స్థలంలో నాన్ లేఅవుట్ వెంచర్లు చేశారు. పట్టణ కేంద్రంలో ఉన్న ఈ వెంచర్లు కొన్ని రోజుల క్రితం నుంచి అమ్మకాలు జరపుతూ లక్షల్లో అమ్మకాలు జరిపి కోట్లలో సొమ్మును రియాల్టర్లు కూడబెట్టుకున్నారని విశ్వసనీయసమాచారం. ఈ వెంచర్లలో గ్రీన్ ల్యాండ్, వాటర్ ఫెసిలిటీ, డ్రైనేజ్, రహదారి, కరెంటు,లాంటి ఎలాంటి అనుమతులు లేకుండా రిజిస్ట్రేషన్లు సాగిస్తూ ప్లాట్లను విక్రయిస్తుండటం గమనార్హం. ఎలాంటి అనుమతుల్లేకుండా సాగుతున్న ఈ అక్రమ దందాను అడ్డుకోవాల్సిన మున్సిపల్ కమిషనర్,గప్‌చుప్‌గా వ్యవహరిస్తుండటం అనుమానాలకు తావిస్తోంది.

### వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చి కొనుగోలుదారులకు వల:

సుమారు కొన్ని ఎకరాల కొద్ది భూమిని వెంచర్‌గా ఏర్పాటు చేసి ఇష్టరజంగా అమ్ముకొస్తున్నారని స్థానికులు చెప్పుకొస్తున్నారు.తొర్రూర్ మున్సిపాలిటీ కావడంతో భారీ డిమాండ్‌తో ప్లాట్లను అంటగడుతున్నారు. గజం రూ.20వేల నుంచి రూ.30వేల వరకు అమ్మకాలు సాగిస్తుండటం ఆశ్చర్యం. లే అవుట్ పర్మిషన్లు లేని భూముల్లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు లభించడం లేదు. దీంతో సాగు భూములను ప్లాట్లుగా భావించి కొనుగోలు చేసిన వారు ఇప్పటికే నానా అగచాట్లు పడుతున్నారు.

### ఈ అక్రమ వెంచర్లలో కొనుగోలు చేస్తే అంతే భవిష్యత్తు లో తప్పని తిప్పలు:

ధనార్జనే ధ్యేయంగా నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటవుతున్న వెంచర్ల కారణంగా ప్లాట్ల కొనుగోలుదారులు నిలువునా మునిగిపోతున్నారు. లే అవుట్ లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే నిబంధనల మేరకు రోడ్లు ఉండని కారణంగా సొంతంగా స్థలం వదిలేసుకోవలసిన పరిస్థితులు ఉంటాయి. ప్రభుత్వ నిబంధనల మేరకు వెంచర్లలోని రోడ్లు 40 ఫీట్ల వెడల్పు ఉండాలి. అంతకు తక్కువ వెడల్పు ఉన్న పక్షంలో నిర్ణీత వెడల్పునకు సరిపడా స్థలాన్ని ప్లాటులో నుంచి మున్సిపాలిటీ పేరిట రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. అప్పుడే ఇంటి నిర్మాణానికి అనుమతులు లభిస్తాయి. ఒకవేళ 40 ఫీట్ల వెడల్పు గలిగిన రోడ్లు ఉన్నప్పటికీ లేఅవుట్ అనుమతులు లేని కారణంగా ఇంటి నిర్మాణానికి అనుమతులు మంజూరు కావు. దీంతో ఇల్లు నిర్మాణానికి అనేక ఆటంకాలు ఏర్పడుతాయి. లే అవుట్ లేని ప్లాట్లలో ఇల్లు నిర్మించదలిస్తే ముందుగా లే అవుట్ రెగ్యులేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. దాన్ని ప్లాటు యజమానే భరించాల్సి ఉంటుంది.

### వెంచర్ కు ఉండాల్సిన నియమనిబంధనలు ఇవి

ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇష్టారీతిన వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. వెంచర్లు ఏర్పాటు చేసే స్థలంలో యజమానులు 40 ఫీట్ల వెడల్పు రోడ్లను నిర్మించాలి. రోడ్ల చివర్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను సిమెంట్, కాంక్రీటుతో నిర్మించాలి. కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి, విద్యుత్ కనెక్షన్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలి. ప్లాట్లు కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించుకొనే ప్రజలకు ఆహ్లాదం కోసం డీటీసీపీ నిబంధనలను అనుసరించి పార్కుకు స్థలం వదలాలి. అందులో సొంత ఖర్చులతో మొక్కలు నాటి అభివృద్ధి చేయాలి. దీని కోసం మున్సిపాలిటీకి 10 శాతం స్థలం వెంచర్ యజమాని అప్పగించాల్సి ఉంటుంది. సదరు స్థలాన్ని మున్సిపాలిటీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించాలి. ఈ ఏర్పాట్లు అన్ని చేశాక లే అవుట్ అనుమతులకు దరఖాస్తు చేయాలి. అధికారులు నిబంధనల మేరకు అభివృద్ధి జరిగిన పక్షంలో లే అవుట్ అనుమతులు మంజూరు చేస్తారు. లే అవుట్ అనుమతులకు నిర్ణీత ఫీజును ప్రభుత్వానికి చెల్లించాలి. ప్రస్తుతం తొర్రూరు శివారులో నలువైపులా వెలిసిన వెంచర్లో ఎక్కడా పై నిబంధనలు అమలు కావడం లేదు. సామాన్యులకు ఆర్థిక భారాలు కలగడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికీ లక్షల్లో గండి పడుతోంది. ఇలాంటి అక్రమ వెంచర్లలో ప్లాట్లు అమ్మకాలు అమాయక ప్రజలకు కొనుగోలు చేపించే వ్యక్తులు ప్రభుత్వ ఉపాధ్యాయులు అయ్యి ఉండటమే విశేషం.

# స్వచ్ఛదనం-పచ్చదనం, పై ప్రజలకు అవగాహన కల్పించి భాగస్వాములు చేయాలి....



**జవహర్ నగర్, ఆగస్టు, 05:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ కార్పొరేషన్ లో మొక్కలు నాటిన వజ్రేష్ యాదవ్, జిల్లా అదనపు కలెక్టర్ నగర మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనంకార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త, మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, మరియు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతిఒక్కరి బాధ్యతగా గుర్తించాలని, తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తంగా చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, సదనంద్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు,

వార్తా ప్రభ
హైదరాబాద్

## "మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎస్వివై యూత్ సభ్యులు" బైరెడ్డి సందీప్ రెడ్డి



**అడ్డగూడూర్: ఆగస్టు 5 (వార్త ప్రభ)** అడ్డగూడూర్ పట్టణ కేంద్రానికి చెందిన రాజోజు నరేంద్రచారి అనారోగ్యంతో ఇటీవలే మరణించడం జరిగింది.ఆ కుటుంబానికి బాల్య స్నేహితులు, మిత్రులు అండగా ఉంటామని హామీ మేరకు స్నేహితులందరూ కలిసి తమ స్నేహితుని కుటుంబానికి 20000 వేలరూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్‌వివై యూత్ అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ తమ చిన్ననాటి మిత్రుడు నరేంద్ర చారి మరణించడం చాలా బాధాకరమన్నారు. చెట్టంతా కొడుకుని కోల్పోయిన చారి కుటుంబానికి మేమంతా సొంత కొడుకుల్లాగా ఉంటామని కుటుంబానికి మనోధైర్యానిచ్చారు. ఈ హార్దిక సహాయనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఎస్‌వివై యూత్ అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎస్‌వివై యూత్ అసోసియేషన్ సభ్యులు తుప్పతి ఉపేందర్, తుప్పతిమహేష్, పరిగెల మహేష్, బుడుగుండ్ల రవి, అలుగుబెల్లి సాయి రెడ్డి, లోడంగి వెంకన్న, బోయపల్లి సుధాకర్, కురుమిళ్ళ బన్ని, తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్ లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ సుజాతనగర్, లో జిల్లా పరిషత్ హై పాఠశాల నుండి మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించినారు అనంతరం పాఠశాల నందు పిల్లలకు పోటీ లను నిర్వహించి మొక్కలు నాటారు గ్రామపంచాయతీ నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు శ్రమదానం చేశారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ త్రినాథ్ బాబు ఎంపీడీవో ఏపీవో ఎంపీ ఓ తదితరులు పాల్గొన్నారు

# ఆర్యభట్ట స్కూల్ బస్సు సీజ్ డ్రైవర్ పై కేసు నమోదు

■ ఎస్సై కూచిపూడి జగదీష్




**తొర్రూర్ ఆగస్టు 5 (వార్తా ప్రభ)** స్థానిక పట్టణ కేంద్రంలో ఉన్న ఆర్యభట్ట కాన్సెప్ట్ స్కూల్ బస్ డ్రైవర్ మద్యం మత్తులో వాహనం నడపడంతో చీకటయపాలెం చర్లపాలెం గ్రామాల మధ్య చెట్ల పొదల్లోకి దూసుకుపోవడంతో, పిల్లలు అరుపులు చేయడంతో డ్రైవర్ సడన్ బ్రేక్ కొట్టడంతో స్కూల్ విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయని, స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.సోమవారం తేదీ 5/ 8 /2024 నాడు ఉదయం ఏడు గంటల 45 నిమిషాలకు ఆర్యభట్ట హైస్కూల్ కు చెందిన స్కూల్ బస్సు చీకటాయపాలెం గ్రామంలో పిల్లలను ఎక్కించుకొని స్కూలుకు వస్తుండగా ఉదయం 8. 15 గంటలకు చీకటాయపాలెం శివారులో అట్టి బస్సు డ్రైవర్ అయినా బైరి సురేష్ S/O వెంకన్న,30 సంవత్సరాలు, నాంచారి మదూర్ అనే వ్యక్తి మద్యం మత్తులో ఉండి వాహనాన్ని అతివేగంగా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడిపి రోడ్డు పక్కకు తీసుకెళ్లడంతో స్కూల్ పిల్లలు గట్టిగా కేకలు వేయడంతో సడన్ బ్రేక్ వేయడంతో పెద్ద ప్రమాదం తప్పినది ఆయన అన్నారు.ఈ విషయం తెలియగానే పిల్లలు తల్లిదండ్రులు వచ్చి తాగిన మైకంలో బస్సు నడిపిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది ఫిర్యాదు పై కేసు నమోదు చేసి ఇట్టి ప్రమాదానికి కారణమైన బస్సును ఆర్టిఏ అధికారులకు అప్పగించగా వారు బస్సు సీజ్ చేయడం జరిగినది ఎస్సై తెలిపారు

# ట్రాఫిక్ సిఐ ముత్తు యాదవ్ ని సన్మానించిన.అశోక్ దత్తులూరి.



**కూకట్ పల్లి ఆగస్ట్ 5 (వార్తాప్రభ):**కూకట్ పల్లి ట్రాఫిక్ సిఐ గా నూతన పదవి బాధ్యతలు చేపట్టిన ముత్తు యాదవ్ ని సోమవారం వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన అశోక్ దుత్తలూరి. ఈ సందర్భంగా దత్తులూరి అశోక్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజలను మన్నలకు పొంది ముమ్ముందు మరిన్ని ఉన్నత వదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

# ఎడిటోరియల్

## జగన్ బెంగళూరులో ఉంటోంది ఇందుకేనా?

ఇటీవల ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్కువగా బెంగళూరు నివాసంలో ఉండటానికే ఇష్టపడుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆయన మూడుసార్లు బెంగళూరు వెళ్లి అక్కడ ఇంటిలో కొన్ని రోజులు గడిపి వచ్చారు. మళ్లీ ఇప్పుడు బెంగళూరు వెళ్లిపోయారు. మొత్తం మీద నాలుగుసార్లు ఆయన బెంగళూరు నివాసానికి వెళ్లారు.వైఎస్ జగన్ రాజకీయాల్లోకి రాకముందు అంటే 2009కి ముందు ఎక్కువగా బెంగళూరులోని నివాసంలోనే తన భార్య, పిల్లలతో ఉండేవారు. 2009లో తొలిసారి రాజకీయాల్లోకి ప్రవేశించి కడప ఎంపీగా గెలిచాక ఆయన హైదరాబాద్ లోని లోటస్ పాండ్ లో ఉన్న నివాసంలో ఉండేవారు.2009 నుంచి 2019 ఎన్నికల ముందు వరకు కూడా అంటే దాదాపు పదేళ్లు హైదరాబాద్ లోని లోటస్ పాండ్ నివాసంలోనే ఉన్నారు. 2019 ఎన్నికలకు కొన్నాళ్లు ముందు గుంటూరు జిల్లా తాడేపల్లిలో నివాసం నిర్మించుకుని అందులోకి మారారు.ఇక 2019 ఎన్నికల్లో గెలిచిన దగ్గర నుంచి ఇటీవల ఎన్నికల్లో ఓడిపోయే వరకు తాడేపల్లి నివాసంలోనే ఉన్నారు. ఈ ఐదేళ్లలో ఒక్కసారి కూడా ఆయన బెంగళూరు నివాసానికి వెళ్లలేదు.ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం, ఏకైక రాజధానిగా అమరావతి ఉండనుండటంతో వైఎస్ జగన్ రాజధాని ప్రాంతంలోనే ఉన్న తాడేపల్లిలో ఉండటానికి ఇష్టపడటం లేదని అంటున్నారు.ఇటీవల ఎన్నికల్లో వైసీపీ గెలిచి ఉంటే జగన్ తన నివాసాన్ని విశాఖకు మార్చుకునేవారు. విశాఖ రుషికొండలో సముద్రానికి అభిముఖంగా రూ.500 కోట్లకు పైగా నిర్మించిన విలాసవంతమైన సౌధాలు ఆయన నివాసానికేనన్న అభియోగాలు ఉన్న సంగతి తెలిసిందే. అయితే వైసీపీ ఓడిపోవడంతో జగన్ విశాఖ కల నెరవేరలేదు.కాగా తాడేపల్లికి బెంగళూరుతో పోలిస్తే హైదరాబాదే దగ్గర. తాడేపల్లికి కూతవేటు దూరంలోనే ఉన్న గన్నవరం విమానాశ్రయం నుంచి హైదరాబాద్ కు బెంగళూరుతో పోలిస్తే ఎక్కువ విమానాలు కూడా తిరుగుతున్నాయి. అయినప్పటికీ జగన్ హైదరాబాద్ లో ఉండకుండా బెంగళూరులోనే ఉండటానికి మొగ్గుచూపడం వెనుక ఆసక్తికర కారణం ఉందని తెలుస్తోంది.ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రస్తుతం హైదరాబాద్ లోని లోటస్ పాండ్ నివాసంలో ఉంటున్నారు. ప్రస్తుతం జగన్, షర్మిల మధ్య సంబంధాలు ఉప్పునిప్పుగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లో ఉండటం జగన్ కు ఇష్టం లేదని.. అందుకే ఆయన భార్యతో కలిసి బెంగళూరు నివాసంలో ఉంటున్నారని టాక్ నడుస్తోంది.వాస్తవానికి లోటస్ పాండ్ నివాసాన్ని వైఎస్సార్ జీవించి ఉన్నప్పుడే నిర్మించారు. దానిపై అటు జగన్ కు, ఇటు షర్మిలకు ఇద్దరికీ హక్కులు ఉన్నాయని తెలుస్తోంది. జగన్ గత ఐదేళ్లు తాడేపల్లిలోనే నివాసం ఉండటంతో లోటస్ పాండ్ లో షర్మిల తన కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. వైఎస్ విజయమ్మ కూడా అక్కడే ఉంటున్నారని తెలుస్తోంది.ఈ నేపథ్యంలో జగన్ బెంగళూరు నివాసాన్ని ఎంచుకున్నారని చెబుతున్నారు. ఈ ఐదేళ్లు ఆయన ఎక్కువ కాలం ఇందులోనే ఉండొచ్చని అంటున్నారు. రాజకీయ కార్యకలాపాలు, పార్టీ వ్యవహారాల నిమిత్తమే అప్పుడప్పుడు తాడేపల్లి వెళ్లి రావచ్చని పేర్కొంటున్నారు.

## ఇబ్రహీంపట్నం నూతన తహసీల్దార్ గా వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకారం



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 5 (వార్తా ప్రభ ప్రతినిధి):-** ఇబ్రహీంపట్నం నూతన తహసీల్దార్ గా వై.వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ ఎల్.ఎన్.వి.ఎస్.రాజు ఏలూరు జిల్లాకు బదిలీ అయ్యారు. సెక్రటేరియట్ లో సెక్షన్ అధికారిగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు ఇబ్రహీంపట్నం తహసీల్దార్ గా బదిలీపై వచ్చారు. ఆయనకు రెవెన్యూ సిబ్బంది స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

## మాటలతో జాగ్రత్త!!




అనవసరపు మాటలు
అనర్థాలకు త్రోవలు
నిరుపయోగమెక్కువజి
గౌరవమే తక్కువ
శక్తిగలవి మాటలు
జీవజలపు ఊటలు
యుక్తితో వాడితే
బాగుపడును బ్రతుకులు
సూటిపోటి మాటలు
నొప్పించును మనసులు
త్రెంచునోయ్! బంధాలు
చీల్చునోయ్! కుటుంబాలు
చెప్పుడు మాటలతో
తప్పుడు మనుషులతో
జాగ్రత్త! అవసరము
లేకుంటే కలవరము
మాట వలనే కీర్తి
అపారమైన స్ఫూర్తి
మాట్లాడే ముందు
యోచిస్తే పసందు

**-గద్వాల సోమన్న**
9966414580

## ప్రజా సమస్యలే ప్రధాన కర్తవ్యం గా భావించి పరిష్కరించాలని తహసిల్దారును కోరిన టిడిపి శ్రేణులు



**కనిగిరి ఆగస్టు 5 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి నూతన తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన అశోక్ కుమార్ రెడ్డికి సోమవారం పట్టణంలోని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసులు రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, అహమ్మద్, వెంకట్ రెడ్డి, ఐ వి నారాయణ, చింతలపూడి తిరుపాలు, నజీర్ బాబు, నాగ, మురళి, మున్నా, జిలాని, ముత్తు, రబ్బాని, తదితరులు ఘనంగా దుశ్యాలవతో సన్మానించి, పుష్పగుచ్ఛంతో, శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తహసిల్దారును వారు కోరారు.

## అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపండి - డిఆర్వో వి. శ్రీనివాసరావు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి )** ప్రజల నుండి స్వీకరించిన అర్జీల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపినప్పుడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక లక్ష్యం నెరవేరుతుందని జిల్లా అధికారులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి జిల్లా రెవిన్యూ అధికారి వల్లభనేని శ్రీనివాసరావు తెలిపారు. కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా డీఆర్వో వి.శ్రీనివాసరావు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన విజ్ఞప్తులను నిశితంగా పరిశీలించి నిర్దేశించిన గడువులోపు వాటికి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. జిల్లా అధికారులు వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించడం ద్వారా అర్జీదారుల అభినందన అందుకోవడంతో పాటు ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చినవారవుతారన్నారు. క్షేత్రస్థాయి అధికారుల సమన్వయంతో అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 140 అర్జీలు అందగా.. వీటిలో రెవెన్యూ-47, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి-20, పంచాయతీరాజ్-20, పోలీస్-14, ఏపీసీపీడీసీఎల్-3, డీఆర్డీఏ-3, డ్వామా-3, వైద్యఆరోగ్యం-3, సర్వే సెటిల్మెంట్-3, సహకార శాఖ-2, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం-2, విద్య-2, గృహ నిర్మాణం -2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్-2, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల-1, బీసీ వెల్ఫేర్-1, సివిల్ సప్లై-1, కాలేజ్ ఎడ్యుకేషన్-1, ఉపాధికల్పన -1, దేవాదాయ-1, గ్రామ వార్డు సచివాయలు-1, ఐసీడీఎస్ -1, ఇరిగేషన్-1, రహదారులు-భవనాలు-1, గ్రామీణ నీటి సరఫరా -1, సోషల్ వెల్ఫేర్ -1, ఖజానా శాఖ -1, గిరిజన సంక్షేమం -1 మొత్తం 140 అర్జీలు స్వీకరించగా వాటిలో 79 అర్జీలను స్వయంగాను, 61 ఆన్లైన్ ద్వారా స్వీకరించడం జరిగిందని డిఆర్వో శ్రీనివాసరావు తెలిపారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలు అందుకున్న 36 ఫిర్యాదులు




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాన్ కంట్రోల్ రూమ్ లో సోమవారం ఉదయం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 36 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అడిషనల్ కమిషనర్ (జనరల్)డాక్టర్ ఏ మహేష్, ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత అధికారులకు ఆ సమస్య గురించి క్షుణ్ణంగా తెలుసుకొని ఆ సమస్య త్వరగా పరిష్కారం అయ్యేటట్టు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందుకున్న ప్రతి ఫిర్యాదును మూడు సర్కిల్లో ఉన్న జోనల్ కమిషనర్లు తమ తమ పరిధిలో నుండి వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందుకున్న 36 ఫిర్యాదుల్లో, అత్యధికంగా పట్టిన ప్రణాళిక విభాగానికి సంబంధించి 15 రాగా, ఇంజనీరింగ్ 8, ఎస్టాబ్లిష్మెంట్ 3, రెవెన్యూ,జెడి అమృత్, వివి యస్, ప్రజారోగ్యం 2, యు సి డి మరియు హార్టికల్చర్ చెరొక ఫిర్యాదులు వచ్చాయి. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అడిషనల్ కమిషనర్ (జనరల్) డాక్టర్ ఏ మహేష్ తో పాటు అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) కే.వీ సత్యవతి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నవళి, చీఫ్ ఇంజనీర్ ఎం. ప్రభాకర్ రావు, చీఫ్ సిటీ ప్లానర్ జీ.వి. జీ. ఎస్.వి ప్రసాద్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, డీఎఫ్ఓ మరియు డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ మాల్యాద్రి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గోదా అమ్మవారి తిరునక్షత్రం వేడుకలు



**జగ్గయ్యపేట ఆగస్టు 5 (వార్తప్రభ)**పట్టణం లోని విజయవాడ రోడ్డులో ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానం నందు బుధవారం గోదా అమ్మవారి తిరునక్షత్రం సందర్భంగా ఉదయం ఎనిమిది గంటలకు పంచామృతాలతో అభిషేకం వివిధ సుగంధ పుష్పాలతో అర్చన గోదా దేవి యొక్క అష్టోత్తరము గోదా స్తుతి 21 సారులు నిర్వహించబడును. అనంతరం తీర్థప్రసాద వితరణ కార్యక్రమమును ఆచార్య నిష్టా గోష్టి వారు నిర్వహించదురు. భక్తులందరూ కూడా అమ్మవారి సేవలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి శ్రీ గోదా అమ్మ వారి యొక్క కృపకు పాత్రులు కాగలరని ఆలయ అర్చకులు శ్రీరంగం శ్రీనివాసాచార్యులు తెలియజేశారు.

## కలెక్టర్ల సదస్సులో జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిది)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోమవారం వెలగపూడి సచివాలయం 5వ బ్లాక్, రెండో అంతస్తులో కలెక్టర్ల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన తొలి కలెక్టర్ల సదస్సులో పాలనలో బాధ్యత, జవాబుదారీతనంపై ముఖ్యమంత్రి మార్గనిర్దేశనం చేశారు. అదే విధంగా ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను విజయవంతంగా అమలుచేయడంపై సూచనలు చేశారు. 100 రోజుల ప్రణాళిక, "పేదల సేవలో" కార్యక్రమం, జీరో పావర్టీ, ఈజ్ ఆఫ్ పబ్లిక్ సర్వీసెస్ తదితరాలపై ముఖ్యమంత్రి కలెక్టర్లకు దిశానిర్దేశనం చేశారు. అదే విధంగా రాష్ట ప్రగతికి సమష్టిగా పనిచేద్దామంటూ గౌరవ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సదస్సులో పేర్కొన్నారు.

## వయనాడ్ వరద బాధితులను ఆదుకోవాలని విరాళాల సేకరణ



**జగ్గయ్యపేట ఆగస్టు 5 (వార్తప్రభ)**కేరళలోని వయనాడ్ వరద బాధితులను ఆదుకోవాలని కోరుతూ పట్టణంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని సిపిఎం పార్టీ మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ కేరళలోని వరదల వలన ఎంతో ప్రాణ, ఆస్తి నష్టం జరిగిందని, ఇటువంటి సంఘటన జరగటం దురదృష్టకరమని బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు స్పందించి విరాళాలు అందజేసి వరద బాధితులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపిఎం పార్టీ నాయకులు కోట కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, రామనాథం, షేక్ గౌస్ మయా, కోటా రవికుమార్, వి వి రాంప్రసాద్, రావెళ్ళ శేషు, దాసరి నాగేశ్వరరావు, భూశమ్మ, బాలు, ఎలకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెనమలూరు తహసీల్దార్ గా కలగర గోపాల కృష్ణ బాధ్యతల స్వీకారం



**పెనమలూరు , ఆగస్టు 5 (వార్తా ప్రభ ప్రతినిధి)** పెనమలూరు మండల నూతన తహసీల్దార్ గా కలగర గోపాల కృష్ణ సోమవారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు రెవెన్యూ సిబ్బంది స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

## ఉదయభానుని కలిసిన సిఎస్ఐ స్కూల్స్ రిటైర్డ్ మేనేజర్



**జగ్గయ్యపేట ఆగస్టు 5 (వార్తప్రభ)**మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ని సిఎస్ఐ కృష్ణ గోదావరి డయోసిస్ సిఎస్ఐ స్కూల్స్ రిటైర్డ్ మేనేజర్ రెవరెండ్ డాక్టర్ పి ఎస్ వి ప్రసాదరావు ఉదయభాను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఉదయభాను జన్మదినం రోజు తాను వేరే చోట ఉండటంతో రాలేకపోయానని ఈ సందర్భంగా తాను తెచ్చిన కేకును కట్ చేయించి పూలమాలతో ఉదయభాను ని సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాష్ట్రస్థాయిలో రాణిస్తున్న ఎస్ నటరాజ్



**జగ్గయ్యపేట ఆగస్టు 5 (వార్తప్రభ)**ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారు జులై 31 ఆగస్టు 1వ తారీఖున విజయవాడ పటమట చిన్నపాటి స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్న మెంట్ లో ఎన్టీఆర్ జిల్లా 2వ స్థానాన్ని ద్వితీయ బహుమతిని వాగ్దేవి జూనియర్ కళాశాల ఐటీ సీఈసీ విద్యార్థి నటరాజ్ సాధించటం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ -బి.సురేష్ తెలిపారు. అంతే కాక ఆగస్టు 22 నుండి జరిగే రాష్ట్ర బ్యాడ్మింటన్ జట్టుకు నటరాజ్ ఎంపి కైనట్లు వివరించారు. ఇంటర్ సీఈసీ గ్రూపులోరాష్ట్రస్థాయిలో 4 వ ర్యాంకు మార్కులు 471/500సాంధించి చదువుతో పాటు క్రీడల్లో రాష్ట్రస్థాయిలోరాణిస్తున్న ఎస్ నటరాజ్ ను. కళాశాల కరెస్పాండంట్ బి . సరిత మరియు అధ్యపక బృందం అభినందించారు.రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీలలో పాల్గొనటానికి కావాల్సిన శిక్షణ ను ఆర్థిక వనరులను కశాలఅందిస్తుందని ప్రిన్సిపాల్ బి .సురేష్ తెలిపారు.

## విలేజ్ క్లినిక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట ఆగస్టు 5 (వార్తప్రభ)** మండలం బలుసుపాడు గ్రామంలో గ్రామస్తులు బద్దుల వెంకటరామయ్య , వెలమాటి చంద్రమౌళి మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ సహకారంతో ఏర్పాటు చేసిన విలేజ్ క్లినిక్ ను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఆరోగ్య సమస్యలకు, గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు వ్యాక్సిన్లు కొరకు ఉపయోగించుకొవాలని తెలిపారు. పేదలకు వైద్య సేవలు అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, డాక్టర్ వెంకట్రావు, వనజాక్షి మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు కౌలు రైతు కార్డులు పంపిణి



**జగ్గయ్యపేట ఆగస్టు 5 (వార్తప్రభ)**మండలం బలుసుపాడు గ్రామంలో గ్రామ పంచాయతీ ఆఫీస్ నందు గ్రామ నాయకులు మరియు విఆర్ఓ షేక్ హుస్సేన్ తో కలిసి గ్రామ రైతులకు కౌలు రైతు కార్డులను అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## తహశీల్దారుగా సారంగపాణి నూతన బాధ్యతలు స్వీకరణ



**పొదలకూరు ఆగష్టు 05 (వార్తాప్రభ)** నూతన తహసీల్దారు గా మలిశెట్టి సారంగపాణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన తిరుపతి జిల్లా వాకాడు మండలం డిప్యూటీ తహసీల్దారు గా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. పలువురు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ పెండింగ్ లో వున్న రెవెన్యూ సమస్యలపై దృష్టి సారిస్తానన్నారు.ప్రజలకు సత్వరమే సేవలందిస్తానన్నారు.

# జగ్గయ్యపేట నుంచి పలువురికి జిల్లా కమిటీలో చోటు

■ జిల్లా ఏపీఎంపీఏ ప్రధాన కార్యదర్శిగా కళ్యాణపు సూర్యప్రకాష్




**జగ్గయ్యపేట, ఆగస్టు 5 (వార్తప్రభ)**మైలవరం లో సోమవారం జరిగిన జిల్లా ఏపీ ఎంపీఏ మహాసభలో జగ్గయ్యపేట నుంచి అనేక మందికి కీలక పదవు లభించాయి. జిల్లా ఏపీఎంపీఏ మహాసభకు సోమవారం జగ్గయ్య పేట నుంచి ఏపీఎంపిఏ అధ్యక్షుడు కాకరపర్తి వెంకట రమేష్ నాయకత్వంలో భారీగా పాత్రికేయులు హాజరయ్యారు. మహాసభలో జిల్లా కమిటీ కార్యవర్గ ఎన్నిక జరిగింది జిల్లా ప్రధానకార్యదర్శిగా కళ్యాణపు సూర్య ప్రకాష్, పీ. ఆర్. ఓ గా మెటికల శ్రీనివాస రావు, కార్యవర్గ సభ్యులుగా పొన్నా వంశీ, గోళ్లమూడి శ్రీనివాసరావులకు ఎన్ని కయ్యారు. నూతన కార్యవర్గంలో పదవు లు పొందిన నలుగురు పాత్రికేయులను జగ్గయ్యపేట ఏపీఎంపీఏ కమిటీ మరియు సభ్యులు అభినందించారు.

# పశ్చిమలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తాం

■ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయం కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రైవేటుకు ధీటుగా పశ్చిమ లోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి కృషి చేస్తున్నారని కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు. సోమవారం 44 వ డివిజన్ లేబర్ కాలనీ లోని ఉప్పలపాటి రామచంద్ర రాజు ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో ముఖాముఖి చర్చించారు. ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన మౌలిక సౌకర్యాలు, పాఠశాలల్లో నమోదు శాతాన్ని పెంచడం, విద్యావ్యవస్థను బలోపేతం చేయడం వంటి, అంశాలను చర్చించారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు నియోజవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి తాగునీటి సౌకర్యం, తరగతి గదుల మరమ్మతులు, టాయిలెట్ల నిర్మాణం, వంటి మౌలిక వసతులను మెరుగుపరిచి విద్య వ్యవస్థను బలోపేతం చేసి పశ్చిమంలో ఆదర్శ పాఠశాలలను నెలకొల్పుతామన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే సుజనా కృషి చేస్తున్నారని తెలిపారు.

# తహశీల్దారుగా ఏవి రమణారావు బాధ్యతలు స్వీకరణ



**చేజర్ల ఆగష్టు 05 (వార్తాప్రభ)** నూతన తహశీల్దారుగా ఏవి రమణారావు సోమవారం తన చాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజల రెవెన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి వారి సమస్యలలను సత్వరమే పరిష్కారిస్తామని తెలిపారు. అక్రమంగా ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘన చేస్తే ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అక్రమ ఇసుక తరలిస్తున్న వారిపై ఉక్కుపాదం మోపుతామని పేర్కొన్నారు.ప్రజలు అర్జీ పూర్వకంగా తెలిపిన వారి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అన్నారు.

# సిబిసిఐడి, సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా సామినేని ఉదయభాను.

## దయ్యాలు వేదాలు వదిలించినట్లుగా మాజీ ఎమ్మెల్యే తత్వం ఉంది – శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**జగ్గయ్యపేట ఆగస్టు 5 (వార్తప్రభ)**పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ కొనకంచి క్రాస్ రోడ్డు వద్ద నవాబుపేట గ్రామానికి చెందిన నాయకుడి పై జరిగిన దాడి విషయంలో తమ తెలుగుదేశం పార్టీ కూడా పూర్తిస్థాయిలో ఖండిస్తుందని తెలిపారు. ఆదివారం జరిగిన ఘటనపై సీఎం ఆఫీస్ కూడా పూర్తిస్థాయిలో ఖండించడంతోపాటు ఎవరైతే దాడికి పాల్పడ్డారో వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ ఆదేశాలు జారీ చేశారే తప్ప. మీ వైకాపా ప్రభుత్వంలో లాగా దాడులు చేసిన వారిని మా ముఖ్యమంత్రి ఏ రోజు సపోర్టు చేయలేదని తెలిపారు. ఉదయభాను మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు ఆయన గవర్నమెంట్ లోనే చిట్యాల శీతారెడ్డి, మల్లారెడ్డి, ముళ్లపాడు లో నరసరావు వంటి మర్డర్ కేసుల్లో మీ హస్తం లేదా అని అన్నారు. ఇప్పటికైనా ఈ ముగ్గురు కేసులతోపాటు నవాబుపేట గింజపల్లి వీరయ్య, బుచ్చయ్య చౌదరి కేసుల్ని సిబిఐ కి ఇవ్వటానికి మేము సిద్ధంగా ఉన్నామని అదేవిధంగా మీరు సిద్ధంగా ఉంటే రావాలని పిలుపునిచ్చారు. 2024లో తెలుగుదేశం గెలుపొందిన తర్వాత దాడులు జరుగుతున్నాయని అసత్య ఆరోపణ చేసే ఉదయభానుకి 2019లో గెలిచిన రోజునే చిల్లకల్లు నుంచి ర్యాలీగా వస్తా వస్తా మా ఎస్.ఎల్.టి ట్రాన్స్పోర్ట్ కు సంబంధించిన మిల్లు పై మరియు మా ఇంటి పై నీ సమక్షంలో దాడులు చేయలేదా అని ఎద్దేవ చేశారు. ఎన్నికలకు ముందు నా సొంత తమ్ముడుపై అసభ్యంగా మాట్లాడింది నువ్వు కాదా? అదే విధంగా బూధవాడ గ్రామానికి చెందిన ఒక కార్యకర్తను (బుజ్జిబాబు) ను కూడా బూతులు మాట్లాడిన సంఘటన మర్చిపోయావా అని విమర్శించారు. నియోజకవర్గంలో బండిపాలెం , ఇందుగుపల్లి వంటి గ్రామాల్లో మా నాయకులు పై, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించింది నువ్వు కాదా అని ఆరోపించారు. నవాబుపేట లో జరిగిన సంఘటన అది కేవలం గ్రామంలో ఉన్నటువంటి పాత కక్షలతో మాత్రమే జరిగిందని అది మా పార్టీకి ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. చిట్యాల కి చెందిన మీ బావ అల్లుడు వాసుదేవ రెడ్డి అక్రమంగా సంపాదించిన డబ్బుతోనే ఎన్నికల్లో విచ్చలవిడిగా ఖర్చు చేశావని ఆరోపించారు.




చిట్యాల లో జరిగిన సీతారెడ్డి, మల్లారెడ్డి వంటి కేసులను అక్రమంగా సంపాదించిన డబ్బుతో పాటు అధికారం అడ్డుపెట్టుకొని కేసులు తీయించుకున్న ఘనత నీదేనని ఆరోపించారు. మర్డర్లు చేసే ఘనత,అక్రమ కేసులు బనాయించే ఘనత నీకే వర్తిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా నీ పద్ధతి మార్చుకోవాలని లేకపోతే చట్టప్రకారంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. నీ తండ్రి హయాంలో బూదవాడలో మునుసూబ్ హత్య చేయించిన ఘనత మీది కాదా అని ఆరోపించారు. నవాబుపేట గుంజుపల్లి వీరయ్య కేసులో మా తమ్ముడు వెహికల్(వాహనము) ఉపయోగించారని అక్రమంగా కేసు పెట్టారు దీనిపై సిఐడి వాళ్లు ఎంక్వయిరీ చేసి ఆ వెహికల్ ఇన్వాల్వ్ చేయలేదని తేలడంతో కొట్టివేశారని చెప్పారు. ఎప్పటికైనా నీకు దమ్ము ధైర్యం ఉంటే సిబిఐ గాని సిఐడికి గాని అప్పగించాలని ఒక లాయర్ ద్వారా లెటర్ పూర్వకంగా రాసిఇచ్చే దమ్ము నీకు ఉందా అని మండిపడ్డారు.

# బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి దంపతులు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమీషనరు సి.పార్థసారథి దంపతుల వారు శ్రీ అమ్మవారి ఆలయమునకు విచ్చేయగా డిప్యూటీ కలెక్టర్ మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి కె ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణా ఎలక్షన్ కమీషనరు దంపతుల వారు అమ్మవారిని దర్శనం చేసుకొనగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి వారు వీరికి శ్రీ అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదము మరియు చిత్రపటం అందజేశారు.

# గాంధీజీ మహిళా కళాశాలలో కామర్స్ డే సెలబ్రేషన్స్



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 5:(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక గాంధీజీ మహిళా కళాశాలలో సోమవారం కామర్స్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజీ డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ డీన్ డాక్టర్ వి. విజయదుర్గా ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార వరంగా వృత్తిపరంగా అనుసరించవలసిన నీతి నియమాలను చక్కగా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన వినూత్న ఆలోచన విధానాలు, వాణిజ్య మాధ్యమాలు తదితరాలతో పాటు కామర్స్ ఎక్స్పో ఆకర్షణీయంగా నిలిచాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కె.వి పిచ్చయ్య, ప్రిన్సిపాల్ ఎం. రమణశ్రీ, కామర్స్ హెచ్ ఓ డి ఎం. శ్రీనివాసరావు, అధ్యాపకులు వి .వేణుగోపాల్, ఏ శేషు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపి ఫైర్ వర్క్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎన్నికైన సుబ్బయ్య




**విజయవాడ ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ ఫైర్ వర్క్స్ మర్చెంట్స్ అసోసియేషన్ ఎలక్షన్ కమిటీ ఆదివారం నెల్లూరులో నిర్వహించారు. ఫైర్ వర్క్స్ డీలర్ల కార్యవర్గ ఎన్నికల్లో ఎఫ్.యం.ఎ.ఎపి నూతన అధ్యక్షునిగా నెల్లూరుకు చెందిన ఫైర్ వర్క్స్ డీలర్ స్వర్ణ ట్రేడర్స్ అధినేత డి.వి.వి.సుబ్బయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సుబ్బయ్య మాట్లాడుతూ ఫైర్ వర్క్స్ మర్చెంట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ జరిగిన రాష్ట్ర కార్యవర్గ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా తనను ఎన్నుకున్నందుకు ప్రతిఒక్క డీలర్ల కు,ఈసీ మెంబర్లకు అండగా ఉండి ప్రతి ఒక్క సమస్యను డీలర్ల సలహాలు సూచనలతో , డీలర్లను సమన్వయం చేసుకుంటూ సమస్యలు పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తూ ముందుకు సాగుతానని సుబ్బయ్య అన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో ఫైర్ వర్క్స్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై మన డీలర్లుతో పూర్వ కమిటీ సభ్యులతో సమావేశమై ఒక నివేదిక రూపొందించి మన సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ అధికారుల సహాయసహకారాలు కోరుతానని సుబ్బయ్య సభను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా సుబ్బయ్య, కార్యదర్శిగా నండిపాటి శ్రీధర్, ట్రెజరీ గా ఎ.వి.రమణయ్య ఎన్నికైనట్లు ఈసీ మెంబెర్స్ ప్రకటించగా పూర్వ అధ్యక్షులు కొత్తూరు ప్రదీప్ నుండి నూతనంగా ఎన్నికైన డి.వి.వి.సుబ్బయ్య భాధ్యతలు స్వీకరించారు అనంతరం ఫైర్ వర్క్స్ మర్చేంట్స్ డీలర్లు సుబ్బయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం మొత్తం కూడా ఏసీ మెంబెర్స్ పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఫైర్ వర్క్స్ డీలర్లు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు లేని బాలికకు చదువు కోసం దీవెన ఫౌండేషన్ ఆర్థిక చేయూత



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తల్లిదండ్రులు లేని పావ కోటా సౌమ్య ఎనిమిదో తరగతి చదువుతూ సింగినగర్ గంగా నమ్మ గుడి వద్ద తన నాయనమ్మ వద్ద ఉంటుంది . కూలి పనులు చేసుకుంటూ పాపని చదివిస్తున్న తన నాయనమ్మ సహాయం కొరకు దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించడం జరిగింది.దీవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీసులు తరపున 10000/-రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. సింగ్ నగర్ ఉమెన్ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ ప్రసన్న , గ్రూప్ సభ్యులు సింగ్ నగర్ కానిస్టేబుల్ చందు, హెూంగార్డు ప్రసాద్ సోమవారం స్కూల్ కి వెళ్లి పాపకు సహాయం అందించడం జరిగింది పేదవారికి ఆపదలో ఉన్నవారికి సహాయము అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులకు సౌమ్య కృతజ్ఞతలు తెలిపారు.

# టెన్త్ ఫెయిలైన విద్యార్థులకు ఈ నెల ఏడో తేదీ నుండి ఉచితశిక్షణ

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పదోతరగతి ఫెయిలైన విద్యార్థులకు ఈనెల ఏడో తేదీ నుంచి తమ కళాశాలలో ఉచిత శిక్షణా తరగతులను ఏర్పాటుచేశామని వన్‌టౌన్ కొత్తపేటలోని ఎస్ఆర్ఎస్వి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ (ఎస్ఆర్ఎస్వి బిఇడి కళాశాల) సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మాజేటి సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్కె దుర్గా సోమవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. పదో తరగతిలో ఫెయిలైన విద్యార్థుల ఉపయోగార్థం ఈశిక్షణా తరగతులు ఏర్పాటుచేస్తున్నామని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధిస్తారని తెలిపారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, సైన్స్,సోషల్ సబ్జెక్టుల్లో ఉచితంగా శిక్షణ ఇస్తామని వివరించారు. వన్‌టౌన్ కొత్తపేటలోని ఎస్ఆర్ఎస్వి బిఇడి కళాశాలలో జరిగే ఈ శిక్షణా తరగతులకు పదోతరగతిలో ఫెయిలైన విద్యార్థులు హాజరుకావాలని కోరారు. ఈనెల 7 నుంచి ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకూ కొనసాగుతాయని తెలిపారు. పదోతరగతి ఫెయిలైన విద్యార్థినీ విద్యార్థులు ఈ తరగతులకు హాజరు కావటం ద్వారా తిరిగి పదో తరగతిలో ఉత్తీర్ణులు కావటానికి అవకాశం ఉంటుందని వివరించారు. పదోతరగతిలో ఫెయిలైన విద్యార్థులు తిరిగి ఈ క్లాసులకు హాజరుకావటం ద్వారా తమ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని తిరిగి జీవితంలో మళ్లీ ఉన్నత స్థానాలకు వెళ్లటానికి ఈ శిక్షణ దోహదపడుతుందని సతీష్ గారు వివరించారు. మిగతా వివరాల కోసం సెల్ : 7995593859ను సంప్రదించాలని కోరారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 05 (వార్తా ప్రభ ప్రతినిధి):-**ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో



టుకే ర్యాలి నిర్వహించారు. బొమ్మల కాలనీ అంగన్వాడి కేంద్రం సెక్టార్ సూపర్వైజర్ జి రమాదేవి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాముఖ్యత, తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం అని,తల్లి పాలు బిడ్డకు ఇవ్వడంలో భర్తలకు కుటుంబ సభ్యులకు అవగాహన కార్యక్రమము నిర్వహించారు. కొత్తగా పుట్టిన పిల్లలకు తల్లి పాలు ఇవ్వడం వలన పిల్లలకు కలిగే ప్రయోజనాలను, తల్లికి కలిగే ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త శ్రీదేవి, అంగన్వాడీ హెల్పర్ దయామణి పాల్గొన్నారు.

# విద్యార్థులు అందరూ లక్ష్యసాధనకు పాటుపడాలి




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి )**విద్యార్థులు అందరూ లక్ష్యసాధనకు పాటుపడాలని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ పాలకవర్గ అధ్యక్షులు చలవాది మల్లికార్జునరావు అన్నారు. బీటెక్ మొదటి ఏడాది కొత్త విద్యార్థులకు తరగతులు ప్రారంభం, పరిచయ కార్యక్రమాలను ఆ కళాశాల సెమినార్ హాల్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన చలవాది మల్లికార్జునరావు మాట్లాడుతూ మావన జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైనదన్నారు. విద్యార్థిగా ఎంత కష్టపడితే అంత ఉన్నత స్థాయికి ఎదగటానికి అవకాశముంటుందన్నారు. ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరిన విద్యార్థులు మంచి స్థాయికి ఎదగటానికి తమను తాము ఉత్తమంగా తీర్చిదిద్దుకోవటానికి కృషి చేయాలని సూచించారు. మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులు పోటీ పడాలన్నారు. ఆ దిశగా విద్యార్థులను తీర్చిదిద్దటానికి తమ కళాశాల యజమాన్యం నిరంతరం బాసటగా నిలుస్తుందన్నారు. కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తమ కళాశాల నిరంతరం కృషి చేస్తుందన్నారు. విద్యార్థుల అభివృద్ధికి అవసరమయ్యే వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ప్రతి విద్యార్థి ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని బయటకు వెళ్లాలని సూచించారు. ఆ దిశగా పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి కే రాఘవయ్య, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పతంజలిశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం . ఎల్బీనగర్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్.



**హైదరాబాద్/ఎల్బీనగర్, ఆగస్టు 5 (వార్తప్రభ):**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని ఎల్బీనగర్ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు.ఈ సందర్భంగా సోమవారం కొత్తపేట డివిజన్ పరిధిలోగల పాత ఫ్రూట్ మార్కెట్ వెనకాల గల ప్రభాత్ నగర్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, కార్పొరేటర్ పవన్, జిహెచ్ఎంసి కొత్తపేట ఇంచార్జ్ ప్రేమ్ తో కలిసి జోనల్ కమిషనర్ పాల్గొన్నారు.కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది ఉన్నారు.

In the Court of
The XIIth Addl. District Judge
At Vijayawada
M.V.O.P. 77/2023
Between :-
తిరుమలశెట్టి వెంకన్న బాబు
... పిటీషనరు
మరియు
షేక్ మస్తాన్ వలి మరియు ఇతరులు
... రెస్పాండెంట్లు
To
R-2 : షేక్ అబ్దుల్ రఫీ, S/o. మునాఫ్, వాన్ ఓనరు, R/o. 25-17-164, 11th Line, శ్రీనివాసరావు తోట, గుంటూరు, గుంటూరు జిల్లా.
పై నెంబరు పిటీషన్‌ను పిటీషనరుకు రోడ్డు ప్రమాదములో తగిలిన గాయములకు నష్టపరిహారం కోరుతూ దాఖలు చేయగా, సదరు 2వ రెస్పాండెంటు అయిన మీరు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరగుటకు ది. 14-08-2024న వాయిదా అయి వున్నది. కావున మీరు ది. 14-08-2024న ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు నందు ప్రత్యక్షంగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షంగా తీర్మానింపబడును.
(By Court Order )
I. మురళీ కృష్ణధర్
M.A., LL.M.,
న్యాయవాది
విజయవాడ. సెల్ : 9246474096
2-8-2024

In the Court of
The XIIth Addl. District Judge
At Vijayawada
M.V.O.P. 76/2023
Between :-
తిరుమలశెట్టి కృష్ణ కుమారి
... పిటీషనరు
మరియు
షేక్ మస్తాన్ వలి మరియు ఇతరులు
... రెస్పాండెంట్లు
To
R-2 : షేక్ అబ్దుల్ రఫీ, S/o. మునాఫ్, వాన్ ఓనరు, R/o. 25-17-164, 11th Line, శ్రీనివాసరావు తోట, గుంటూరు, గుంటూరు జిల్లా.
పై నెంబరు పిటీషన్‌ను పిటీషనరుకు రోడ్డు ప్రమాదములో తగిలిన గాయములకు నష్టపరిహారం కోరుతూ దాఖలు చేయగా, సదరు 2వ రెస్పాండెంటు అయిన మీరు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరగుటకు ది. 13-08-2024న వాయిదా అయి వున్నది. కావున మీరు ది. 13-08-2024న ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు నందు ప్రత్యక్షంగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షంగా తీర్మానింపబడును.
(By Court Order )
I. మురళీ కృష్ణధర్
M.A., LL.M.,
న్యాయవాది
విజయవాడ. సెల్ : 9246474096
2-8-2024

In the Court of
The Prl. Junior Civil Judge
At Vijayawada
O.S. 558/2019
Between :-
Kollipara Nagamani
... Plaintiff
And
Siripurapu Seetha Rambabu
... Defendant
To
Siripurapu Seetha Rambabu, S/o. Vinaya Babu, R/o. P.No. 2, 3rd Floor, Lohia Towers, Patamata, Vijayawada - 10.
Please take Summons that the above Suit filed against You and the same is posted on 21-8-2024 for your appearance.
Therefore You are hereby directed to appear on 21-8-2024 at 10-30 A.M. either in Person or through Your Advocate before the Hon'ble Court and in default the matter will be decided exparte.
Hg. Dt. 21-8-2024
(By Court Order)
Koganti Nageswara Rao
Advocate
Sarada Towers,
Governorpet, Vijayawada-2
2-8-2024

# బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ మెరుగుపరచవలసిందిగా సిపిఎం వినతి

## ప్రైవేటు రంగంలో సిగ్నల్స్ ఫుల్ ప్రభుత్వ రంగంలో సిగ్నల్స్ నిల్



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నగరంలో పలు ప్రాంతాల్లో బిఎస్ఎన్ఎల్ ఫోన్ వినియోగదారులకు సిగ్నల్స్ నెట్వర్క్ సక్రమంగా అందుకు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వచ్చిన ఫిర్యాదుల మేరకు సోమవారం చుట్టుగుంట బిఎస్ఎన్ఎల్ భవన్లో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కి సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి 50 డివిజన్ కార్పొరేటర్ బోయి సత్య బాబు మాట్లాడుతూ నగర ప్రజలు ప్రైవేట్ మొబైల్ కంపెనీల ఛార్జీలు భరించలేక బిఎస్ఎన్ఎల్ వైపు మొగ్గు చూపుతున్న పరిస్థితుల్లో వినియోగదారులకు మెరుగైన సిగ్నల్స్ అందించవలసిన పరిస్థితిల్లో సిగ్నల్స్ సక్రమంగా అందక అనేకమంది విలువైన సమయం కోల్పోతున్నారని పలు రకాల ఇబ్బందులు గురవుతున్నారని కావున బిఎస్ఎన్ఎల్ యాజమాన్యం వెంటనే వినియోగదారులు అందరికీ సిగ్నల్ సక్రమంగా అందే విధంగా నెట్వర్క్ సేవలను మెరుగుపరచాలని అసౌకర్యం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు దీనిపై స్పందించిన అసిస్టెంట్ జిఎం సిగ్నల్ వ్యవస్థ మెరుగుపరిచే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కలిసిన వారిలో సిపిఎం నాయకులు ఎస్కే బాజీ కే లక్ష్మణ యు రాము పాల్గొన్నారు.

# ఈ నెల 10 న పశ్చిమ ఎన్డీయే కార్యాలయంలో జరగనున్న జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకుసుజనా ఫౌండేషన్ మరియు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 10వ తేదీన భవానిపురంలోని ఎన్డీయే కార్యాలయంలో జరగనున్న జాబ్ మేళా ను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎన్టిఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ సూచించారు. సోమవారం ఎన్డీయే కార్యాలయంలో కూటమి నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వహించి



జాబ్ మేళా విధివిధానాలను స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా నిరుద్యోగులను గుర్తించి సుజనా ఫౌండేషన్ ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళా గురించి ప్రతి ఒక్క నిరుద్యోగికి తెలియజేయాలన్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు టెక్ మహీంద్రా, అరబిందో ఫార్మా, రిలయన్స్ జియో, బిగ్ సి, బిగ్ బాస్కెట్, ఐసిఐసిఐ బ్యాంక్, అపోలో ఫార్మసీ, బ్యాంకింగ్, నవత ట్రాన్స్పోర్ట్ వంటి, అనేక బహుళ జాతీయ కంపెనీలు హాజరై 3 వేల ఉద్యోగాలకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయన్నారు. పశ్చిమలో ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే ధ్యేయంగా సుజనా కృషి చేస్తున్నారన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ,డిప్లమా, ఇంజనీరింగ్ చేసిన అభ్యర్థులు పాల్గొనాలని కోరారు. సంబంధిత సర్టిఫికెట్లు, బయోడేటా, ఆధార్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో హాజరు కావాలన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పూర్తి వివరాలకు 7032399488,9000412345, అనే నెంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వైస్ చైర్మన్ గుడివాడ కృష్ణ కిషోర్, ఇన్చార్జ్ చింతపల్లి అజయ్ బాబు, మోహన్ వంశీ, కార్పొరేటర్ బుల్లా విజయ్, బొమ్మ కంటి వెంకటరమణ కుమార్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూజ అన్న ప్రసాద వితరణలో బిజెపి నేత కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,ఆగస్టు 5 (వార్తాప్రభ):**పూజ,అన్నప్రసాద వితరణ కార్యక్రమాల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కరరెడ్డి.శేరిలింగంపల్లి డివిజన్ లోని రాజీవ్ గృహకల్ప నల్ల పోచమ్మ గుడి ధర్మకర్త, కాంటెస్టెడ్ కార్పోరేటర్ శివకుమార్ ఆద్వర్యంలో నిర్వహించిన పూజ, అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వితరణ చేసిన కసిరెడ్డి భాస్కరరెడ్డి.ఈ సందర్భంగా కసిరెడ్డి భాస్కరరెడ్డి మాటాడుతూ నల్లపోచమ్మ తల్లి అందరిని చల్లగా చూడాలని కోరుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు,యువకులు, మహిళలు,స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో సగరులు రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శిస్తాం - ఉప్పరి శేఖర్ సగర



**శేరిలింగంపల్లి,ఆగస్టు 5 (వార్తాప్రభ):**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా సగరుల రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శిస్తామని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర



అన్నారు.గచ్చిబౌలిలోని సగర సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సగర సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలను తీర్మానించింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ ధన బలం లేక చట్టసభల్లో అడుగు పెట్టడానికి అవకాశం లేని తమ జాతి భవిష్యత్తు రాజకీయాలను శాసించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలలో వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా,ఎంపీటీసీలుగా, జెడ్పిటిసిలుగా,ఎంపీపీలుగా, జెడ్పి చైర్మన్ లుగా,కౌన్సిలర్లుగా,కార్పొరేటర్లుగా,చైర్మన్లుగా రాష్ట్రవ్యాప్తంగా పోటీ చేసి మెజారిటీ స్థానాలలో విజయం సాధించడం కోసం తమ ప్రయత్నం కొనసాగిస్తామని అన్నారు. వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న సగరులు రాబోయే ఎన్నికలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు సగరులకు మెజారిటీ స్థానాలలో అవకాశాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. సగరులను విస్మరించే ఏ రాజకీయ పార్టీనైనా ఓడించడం కోసం తమ ప్రయత్నం ఉంటుందని,సగరులను గుర్తించి అవకాశాలు కల్పించే ఏ రాజకీయ పార్టీనైనా ఆదరించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు..సగరులను చైతన్యపరిచే లక్ష్యంతో కాల పరిమితి పూర్తయిన జిల్లాలలో త్వరలోనే తిరిగి నూతన కమిటీలను ఏర్పాటు చేసి సంఘాన్ని మరింత బలోపేతంగా నిర్మాణం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర,రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి సగర, రాష్ట్ర సంఘం ముఖ్య సలహాదారులు ఆర్.బి ఆంజనేయులు సగర,సగర ఆత్మగౌరవ భవన వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతి సాగర్,రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు మర్క సురేష్ సగర,ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, కోశాధికారి సాయి గణేష్ సగర, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర,ప్రధాన కార్యదర్శి అతినారపు విజయలక్ష్మి సగర, కోశాధికారి సూర జయమ్మ సగర,రాష్ట్ర పాలకమండలి సభ్యులతో పాటు 24 జిల్లాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,కోశాధికారులు, రాష్ట్ర యువజన సంఘం, మహిళా సంఘం కమిటీల సభ్యులు హాజరయ్యారు.

# చేనేత కళాకారులను ప్రోత్సహించేందుకు శిల్పారామం ఎల్లప్పుడూ ముందుంటుంది -కిషన్ రావు



**శేరిలింగంపల్లి,ఆగస్టు 5 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో డెవలప్మెంట్ కమీషనర్ ఫర్ హ్యాండ్లూమ్స్,మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్,గవర్నమెంట్ అఫ్ ఇండియా (వీవర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్) సంయుక్త నిర్వహణ లో డైరెక్టర్ , రీజినల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ డాక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యం లో శిల్పారామం ఎత్నిక్ హాల్ లో సోమవారం " జాతీయ చేనేత దినోత్సవం " సెలెబ్రేషన్స్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ జి.కిషన్ రావు ఐఏఎస్,చేనేత



కళాకారుడ్లు పద్మశ్రీ అవార్డీ గజం గోవర్ధన్,పద్మశ్రీ గజం అంజయ్య,శివ కుమార్ స్టేట్ అవార్డీ,కొండా కవిత రెడ్డి హ్యాండ్లూమ్ క్యురేటర్,విజయలక్ష్మి కోయల్ గూడెం ముఖ్య అతిధులుగా విచ్చేసి కార్యక్రమాలలో పాల్గొని వారి అభిప్రాయాలను తెలియచేసారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్బంగా 20 మంది నేషనల్ అవార్డీ చేనేత కళాకారులను సత్కరించారు.మినిస్ట్రీ అఫ్ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ వారు నిర్వహించే చేనేత పథకాల గురించి శిల్పారామం లో ఉన్న చేనేత హస్తకళాకారులందరికి ఆ పథకాలు ఎలా ఉపయోగపడుతాయో డైరెక్టర్ అరుణ్ కుమార్ అవగహన కార్యక్రమం ఏర్పాటు చేసారు.చేనేత కళాకారులను ప్రోత్సహించడానికి శిల్పారామం ఎల్లపుడు ముందు ఉంటుందని అని కిషన్ రావు తెలిపారు.

# స్వచ్ఛదనం - పచ్చదనం ప్రారంభ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్

**శేరిలింగంపల్లి,ఆగస్టు 5 (వార్తాప్రభ):**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టత్మకంగా చేపట్టిన స్వచ్చదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ వార్డు ఆఫీసులో స్థానిక నాయకులు,జీహెచ్ఎంసీ అధికారులతో కలసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ స్వచ్చదనం – పచ్చదనం కార్యక్రమాన్ని పచ్చ జెండా ఊపి ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్,అధికారులు, స్థానిక నాయకులతో కలసి అంజయ్య నగర్ కాలనీలోని పలు వీధుల్లో స్వచ్చదనం – పచ్చదనం కార్యక్రమంపై ప్రజలలో అవగాహనాకై పాదయాత్ర చేశారు.జీహెచ్ఎంసీ అధికారులు,సిబ్బంది,ప్రజల



సమన్వయంతో 5 రోజులు బాటు స్వచ్చదనం – పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఒక్కో రోజు ఒక్కో సమస్యను ప్రాధమికంగా తీసుకోని, బస్తీలలో,కాలనీలలో,మెయిన్ రోడ్ల పై చెత్త వంటి వ్యర్థల తొలగింపు,దోమలు నిర్మూలన, చెరువులు పరిరక్షణ,పార్కుల సుందరికరణ,ఓపెన్ నాలాలు క్లీనింగ్ వంటి బహుత్తర చర్యలు తీసుకోని, చివరి రోజున వన మహొత్సవ కార్యక్రమంలో భాగంగా, మొక్కలు నాటటం వంటి 5 రోజులు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.కాబట్టి జీహెచ్ఎంసీ అధికారులు,సిబ్బందికి ప్రజలు నుండి తగిన సహకారం అందిచాలని కోరారు.ఈ స్వచ్చదనం – పచ్చదనం ప్రారంభ కార్యక్రమంలో కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా వార్డు అడ్మినిస్ట్రేషన్ అధికారి,నోడల్ ఆఫీసర్ శ్రావణ్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగపు అధికారి డిఈ రమేష్,టౌన్ ప్లానింగ్ విభాగపు అధికారి లక్ష్మి నారాయణ,టాక్స్ ఇన్స్పెక్టర్ ఆనంద్,బిల్లు కలెక్టర్స్ వెంకటేష్, ఉపేందర్ రెడ్డి, సీఓ పద్మ,ఆర్ పి రూప రెడ్డి,రేణుక, ఎంటోమాలజీ ఇంచార్జి సత్తార్, శానిటేషన్ ఎస్ఆర్పి రాజయ్య, ఎస్ఎఫ్ఏ రమేష్,సుదీష్, వర్క్ ఇన్స్పెక్టర్స్ పరమేష్, వినోద్ , సీనియర్ నాయకులు నరసింహ సాగర్,జంగం గౌడ్, లక్ష్మి బాయి,విక్రమ్,గణపతి,పి. రామకృష్ణ,గిరి గౌడ్,సాగర్ చౌదరి,స్వామి సాగర్,లక్ష్మణ్ ముదిరాజ్,కుమార్ ముదిరాజ్, ఖాసీం,శ్రీరామ్ మూర్తి,కృపాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఇద్దరి జీవితాలను,భవిష్యత్ ని తారుమారు చేసిన ఇన్ స్టా గ్రామ్ వేదిక

## ఒకరు అబాసుపాలు, మరొకరు జైలు పాలు

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కేసులో ముద్దాయికి జీవిత ఖైదు కఠినకారాగార జైలు శిక్ష మరియు జరిమానా విధించి న్యాయస్థానం తీర్పు ఇచ్చిందిఇద్దరి జీవితాన్ని తారుమారు చేసిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.కొత్తపేట పోలీసు స్టేషన్ పరిధిలోని కే.ఎల్.రావు నగర్ కు చెందిన మైనర్ బాలిక (16) వాళ్ళ అమ్మ మరియు చెల్లితో కలిసి నివాసం ఉంటున్నట్లు. ఈ క్రమంలో ఇనస్టాగ్రామ్ లో తెలంగాణా రాష్ట్రం నాగర్ కర్నూల్ జిల్లా కు చెందిన ఎం.డి. ఖాజా మొహిద్దీన్ వయసు (22) అనే యువకుడు పరిచయమై ప్రేమిస్తున్నాని పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనతో రమ్మనగా నమ్మి బాధితురాలు వెళ్ళగా బాధితురాలుని హైదరాబాద్ మరియు కర్నూలు లో తిప్పుతూ అక్కడ బాధితురాలుని ఒక లాడ్జి లోనికి తీసుకొని వెళ్లి మాయ మాటలతో నమ్మించి బలవంతంగా శారీరకంగా కలిసినాడు. అనంతరం ఆ అమ్మాయిని కొన్ని ఊర్లు తిప్పి తన దగ్గర తెచ్చుకుని డబ్బులు అయిపోయినాయని చెప్పి బస్సు ఎక్కించి విజయవాడకు పంపించి వేశాడు. ఇంటికి వచ్చిన అనంతరం మైనర్ బాలిక తల్లితో సదరు జరిగిన విషయం చెప్పగా గతేడాది జూన్ 5 .2023 వ తేదీన కొత్తపేట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా సదరు ఫిర్యాదు పై పోలీసు వారు క్రైమ్ నెంబర్ 511 /2023 **u/s** 363,366,343,376(**d)IPC & section 4 of POCSO** యాక్ట్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అప్పటి కొత్తపేట ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం ఆ కేసు దర్యాప్తు చేసి నిందితుడైన తెలంగాణా రాష్ట్రం నాగర్ కర్నూల్ జిల్లా కు చెందిన ఎం.డి.ఖాజా మొహిద్దీన్ ను వారంలో అరెస్ట్ చేసి సి.ఎం.ఎం కోర్ట్ లో హాజరు పరచి రిమాండ్ కు తరలించడం జరిగింది. అనంతరం చార్జ్ షీట్ ఫైల్ చేశారు.విచారణ అనంతరం నిందితుడు ఎం.డి.ఖాజా మొహిద్దీన్ పై నేరం ఋజువైనందున సోమవారం విజయవాడ పొక్సో కోర్టు ఇన్ చార్జ్ జడ్జి తిరుమల వెంకటేశ్వర్లు నిందితుడు కి జీవిత ఖైదు కఠినకారాగార జైలు శిక్ష మరియు రూ.30,000/– జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది. జరిమానా మొత్తం బాలికకు చెందేవిధంగా ఆదేశించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ గుజ్జుల నాగి రెడ్డి, అప్పటి కొత్తపేట ఇన్స్పెక్టర్ శ్రీ సుబ్రహ్మణ్యం , సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్, మరియు సిబ్బంది పర్యవేక్షణలో 13 మంది సాక్షులను విచారించడం జరిగింది.

# 13న ఫెర్రీ టు రాయపూడి టు ఫెర్రీ లాంచీల నిర్వహణకు బహిరంగ వేలం పాట

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 5 (వార్తా ప్రభ ప్రతినిధి):–** ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ ఆధీనంలోని ఇబ్రహీంపట్నం



ఫెర్రీ టు గుంటూరు జిల్లా రాయపూడి టు ఫెర్రీ వరకు కృష్ణా నదిలో లాంచీ సర్వీసుల నిర్వహణకు 2024 – 25 సంవత్సరానికి ఈ నెల 13న బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ముఖ్య కార్య నిర్వహణాధికారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అప్పగించబడిన తేదీ నుంచి సంవత్సర కాలానికి రూ.22.55 లక్షలుగా నిర్ణయించిన అప్ సెట్ ధరకు లాంచీ తిప్పుకొని సుంకం వసూలు చేయుటకు 13న మచిలీపట్నం జిల్లా పరిషత్ కార్యాలయంలో షీల్డ్ టెండర్, బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు చెప్పారు. వేలంపాటలో పాల్గొనేవారు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట లోపు షీల్డ్ టెండర్ వేయాలని, మధ్యాహ్నం 3 గంటలకు వేలంపాట నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా పరిషత్ వారు నిర్దేశించిన షరతులకు లోబడి వేలం నిర్వహించుటకు పాటదారులు రూ.5.64 లక్షల ధరావత్ డిమాండ్ డ్రాఫ్ట్ ను జిల్లా ప్రజా పరిషత్తు ముఖ్య కార్యాల నిర్వహణ అధికారి పేరుతో తీసుకోవాలని సూచించారు. ఇతర వివరాలు/ షరతులు తెలుసుకునేందుకు కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము మరియు ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయం పని వేళల్లో సంప్రదించాలని కోరారు.

# తహశీల్దార్ హరికుమార్ కి అభినందనలు తెలిపిన ఆర్ఈఎఫ్

**అనంతపురం, ఆగస్టు 5 (వార్తా ప్రభ ప్రతినిధి):**అనంతపురం అర్బన్ తహశీల్దార్ హరికుమార్ కి రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి. నాగభూషణం ఆద్వర్యంలో నాయకులు సోమవారం అభినందనలు తెలియచేసారు. అదేవిధంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఆర్. నారాయణ నాయక్, జి. శ్రీనివాసులు, బి. ఉమాశంకర్, మావటి శ్రీరాములు, బి. రాజశేఖర్, మహేష్ నాయక్, వరధరాజులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్,ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

## ఎస్.ఎఫ్.ఐఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ధర్నా- ఎస్.ఎఫ్.ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు




**తొర్రూర్ ఆగస్టు 5 (వార్తా ప్రభ)**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8500 వేల కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో తొర్రూర్ జూనియర్ కాళాశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... జిల్లా విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవడం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.స్కాలర్షిప్ రాకపోవడం వలన పేద విద్యార్థులకు చదువు అందని ద్రాక్ష గా మారింది అని అన్నారు.చాలా మంది విద్యార్థులు స్కాలర్షిప్ మీద ఆధారపడి కళాశాలలకు వస్తున్నారని అన్నారు..స్కాలర్షిప్ ఇవ్వకపోవడం అంటే పేద విద్యార్థులకు ,చదువును దూరం చేయడమే అని అన్నారు.కావున ప్రభుత్వం స్పందించి వెంటనే పెండింగ్ స్కాలర్షిప్లను ఫీజు రియంబర్స్మెంట్స్ను విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు సుమంత్ ,రాజేష్,చరణ్,ప్రిన్స్,వినయ్ చందు,మహేష్,ప్రవీణ్ పాల్గొన్నారు.

# సుజాతనగర్ మండల కేంద్రంలో మాదిగ ఐక్యవేదిక నిర్మాణ సభ

## మండల నూతన కమిటీ ఎన్నిక

## మాదిగల అభ్యున్నతి కోసం ఉద్యమించాలని ఏకగ్రీవ తీర్మానం



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుజాతనగర్ మండలంలో మాదిగ కమ్యూనిటీ ప్రజలు మొదటి నిర్మాణ సభను సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు" అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి సుజాతనగర్ సెంటర్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు "సెంటర్లో కమ్యూనిటీ జెండాను



ఎగరవేసి అనంతరం మండల కేంద్రంలో నిర్మాణ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా పాల్గొన్న ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ" దేశంలోని రాష్ట్రంలో మాదిగలపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని ,అందరం వాటిని అరికట్టేందుకు ఐక్యతగా పోరాడాలని ,పార్టీలకు మతాలకు అతీతంగా ఐక్య ఉద్యమాలు చేపట్టాలని అన్నారు ,ప్రభుత్వం నుండి మాదిగలకు రావాల్సిన ఫలాలను పొందేందుకు అందరం కృషి చేయాలని, మండలంలో మాదిగ గ్రామాల్లో మౌలిక వసతుల కోసం ఉద్యమించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మాదిగ సంఘం రాష్ట్ర నాయకులు కూసపాటి శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది మారుపాక రమేష్ ,కనుకుంట్ల నిర్మల, కత్తి వెంకన్న, వేల్పుల భాస్కర్, గుండేటి వెంకట్ రాములు ,మురిపిటి రాములు ,మురిపిటి నగేష్ ,కత్తి బాలకృష్ణ ,మంద రాజు, కాకటి బాబు, , తదితరులు పాల్గొన్నారు

# శ్రీశ్రీశ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవాన్ స్వామి వారి దీక్షాధారణ ప్రారంభం

## –మహొత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 05(వార్తా ప్రభ ప్రతినిధి):–** కొండపల్లిలో పట్టణంలోని శ్రీ గిరి వీరేశ్వర విశ్వేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవాన్ మరియు శ్రీ కామాక్షి అమ్మవార్ల సన్నిధియందు సోమవారం జరిగిన శ్రీశ్రీశ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహొత్సవంలో ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురాం, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ అక్కల రామ్మోహనరావుతో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా శ్రీశ్రీశ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవాన్ స్వామి వారి దీక్షాధారణను పలువురు భక్తులు స్వీకరించారు. ముందుగా ఆలయాల్లో దేవతమూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారికి భక్తులు ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా,ఆలయ ధర్మకర్త కత్తురాజు రామకృష్ణ స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ లో 10 వేల లక్ష్యం మైలు రాయి దాటిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జనసేన పార్టీ క్రియ శిలిక సభ్యత కార్యక్రమం చివరి రోజు సందర్భంగా 42వ డివిజన్ అధ్యక్షురాలు ప్రియదర్శిని కాలనీలో, మరియు ట్రెండ్స్ దగ్గర భవన నిర్మాణ కార్మికులకు సభ్యత్వం చేసి సభ్యత్వం ఒక్క ఉపయోగాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి తిరుపతి సురేష్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో 10,000 మైలు రాయి దాటి సభ్యత్వలు చేయటంలో జనసేన పార్టీ నాయకులు ప్రతి ఒకరు కృషి చేశారన్నారు. రాష్ట్ర ప్రజలు కూడా పెద్ద ఎత్తున సభ్యత్వం చేయుంచుకోవటని ఇష్ట పడటంతో జనసేన పార్టీ సభ్యత్వాలు గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం రెట్టింపు అయ్యాయన్నారుఈ కార్యక్రమంలో తీరుమారెడ్డి గణేష్,వినోద్, రఫీ, సల్మాన్,శ్రీను, శేఖర్, తదితరులు పాల్గొన్నారు

# తల్లిపాలు వారోత్సవాలు ముఖ్య ఉద్దేశం..

● వీరవల్లి సర్పంచ్ పిల్లా అనితా రామారావు



హనుమాన్ జంక్షన్,ఆగష్టు 5 (వార్తాప్రభ) : బాపులపాడు మండలం వీరవల్లి శాలివాహన కాలనీ అంగన్వాడీ కేంద్రం - 3 లో తల్లిపాలు వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సర్పంచ్ పిల్లా అనితా రామారావు, ఉపసర్పంచ్ లంక అజయ్ కుమార్ విచ్చేశారు. తల్లి పాల ప్రాముఖ్యత, తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో పిల్లల తల్లులు, గర్భిణీ మహిళలకు అంగన్వాడీ వర్కర్ రమాదేవి తెలియజేశారు. బిడ్డ పుట్టిన మొదటి గంట లో తల్లి పసుపు రంగులోని చిక్కటి పాలు ( ముర్రుపాలు ) బిడ్డ కు అమృతం లాంటిదని తల్లి పాలు సంపూర్ణ ఆహారమని సచివాలయం ఏఎన్ ఎం నాగమణి, వివరించారు. అనంతరం సర్పంచ్ పిల్లా అనిత రామారావు మాట్లాడుతూ తల్లిపాలల్లో బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయనీ, అలాగే వ్యాధి నిరోధక శక్తి కలిగిఉంటుందని చెప్పారు. బిడ్డకు మొదటి 6 నెలలు తల్లి పాలే సంపూర్ణ ఆహారమన్నారు. 6 నెలలు దాటిన తరువాత తల్లి పాలతోపాటు అనుబంధ ఆహారం కూడా ఇస్తారని తెలిపారు. ఉపసర్పంచ్ లంక అజయ్ కుమార్ మాట్లాడుతూ తల్లిపాలు ప్రాముఖ్యత గురించి గర్భిణి స్త్రీ లకు, బాలింతలకు, కుటుంబ సభ్యులకు అవగాహన పెంచుకోవాలన్నారు. తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసార వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడతాయని పిల్లల మేధస్సు ను మెరుగుపరచడంలో తల్లి పాలు చక్కగా సహాయపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కుమ్మరకాలనీ ఎంపీపీ స్కూల్ హెచ్ ఎం భగీరథ, సుహాసిని, వీరనాగమణి, కె హేమలత, ఆశావర్కర్లు పుష్పకుమారి, రాధిక, హెల్పర్ పిల్లా బేబి గర్భిణి మహిళలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు

# ఏపి.బీసీ వసతి గృహ సంక్షేమ అధికారుల సంగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పోటీలో రావి రవి ప్రసాద్



విజయవాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ బీసీ వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘ ఎన్నికలలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా పోటీ చేస్తున్నట్లు ఉమ్మడి కృష్ణా జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారుల పూర్వ అధ్యక్షులు రావి రవి ప్రసాద్ ఒక ప్రకటన లో తెలిపారు. నంద్యాల జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘ ప్రస్తుత అధ్యక్షులు అద్దంకి. నాగేంద్ర రాష్ట్ర ప్రెసిడెంట్ గా పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.. సంక్షేమ వసతి గృహాల నిర్వహణ లో వున్న ప్రధాన సమస్యలైన మౌలిక వసతులు మెరుగు పర్చడం, మరమ్మత్తులు చేయటం,గత ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన డైట్, కాస్మోటిక్స్, ట్యూటర్ చార్జీలు విడుదల, 16 సంవత్సరాలనుండి పెండింగ్ లో వున్న కళాశాల వసతి గృహ సంక్షేమ అధికారుల సర్వీస్ రూల్స్ సమస్య ను పరిష్కరించటం, ప్రభుత్వం వద్ద పెండింగ్ లో వున్న 40 గ్రేడ్ -1పోస్టు శాంక్షన్ సాధించటం, గ్రేడ్ -1 రేషియోను 1:10 నుండి 1:5 కి మార్చి వసతి గృహ అధికారుల ప్రమోషన్ ఛానెల్ మెరుగు పర్చడం.. దశాబ్దాలు గా పెండింగ్ లో ఎర్న్ లీవ్స్, హెచ్ డబ్ల్యు ఓ ఎస్ కు సాధించటం, వచ్చే పి.ఆర్. సి .లో మెరుగైన పే స్కేల్ సాధన తమ ప్రధాన ఎజెండా అని పేర్కొన్నారు.. కృష్ణా జిల్లా అధ్యక్షులు ఎస్. సురేష్ మాట్లాడుతూ రవి ప్రసాద్ కార్యదక్షత, చొరవ, సమస్యలు పట్ల వున్న అవగాహన తమ సమస్యల సాధన లో ఉపయోగ పడుతుంది అని, రాష్ట్ర వ్యాప్తంగా వున్న వసతి గృహ సంక్షేమ అధికారులు.. తమ ప్యానెల్ అభ్యర్థులను గెలిపించాలని పేర్కొన్నారు.. ఈ సమావేశం లో ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలోని వసతి గృహ సంక్షేమ అధికారులు, కృష్ణా జిల్లా గౌరవ అధ్యక్షులు గంగుల. చిరంజీవి, జిల్లా కార్యదర్శి యం డి షాతుల్లా, ట్రెసరర్ సి. హెచ్ రవికిశోర్ తదితరులు పాల్గొని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా శ్రీ అర్.రవి ప్రసాద్ అభ్యర్థిత్వాన్ని బలపరిచారు..

# మంగినపూడిలో గర్భవతులకు శ్రీమంతాలు



మచిలీపట్నం,ఆగష్టు 5 (వార్తాప్రభ) : ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బందరు మండలం మంగినపూడి గ్రామంలో గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించారు. సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసిడిఎస్) బందరు ప్రాజెక్టు పరిధిలోని తాళ్లపాలెం సెక్టార్ మంగినపూడిలో ఈ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ వైద్య ఆరోగ్య సిబ్బంది తల్లిపాల ప్రాముఖ్యతను వివరించటతోపాటు గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఇలా ఉండగా తల పాలెం సెక్టార్లో అన్ని అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో తల్లిపాల ప్రాముఖ్యత గురించి కార్యకర్తలు వివరించారు. మంగినపూడి లో స్కూలు ఉపాధ్యాయిని లీలావతి ఏఎన్ఎం యామిని అంగన్వాడీ కార్యకర్తలు మేరీ పద్మ దేవి ఆశాకుమారి పాల్గొన్నారు.

# జి.కొండూరు తహశీల్దార్ గా చాట్ల వెంకటేశ్వర్లు





జి.కొండూరు,ఆగష్టు 5 (వార్తాప్రభ) : జి.కొండూరు మండల తహశీల్దార్( మండల మేజిస్ట్రేట్)గా చాట్ల వెంకటేశ్వర్లు సోమవారం సొంతంత్రం బాధ్యతలు చేపట్టారు. జి. కొండూరు మండలం తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తూ సాధారణ ఎన్నికల్లో భాగంగా అక్కడ నుంచి ఇతర జిల్లాకు బదిలీఅయిన వెంకటేశ్వర్లు ను రెవెన్యూ శాఖ ఉన్నత అధికారులు జి.కొండూరు మండల తహశీల్దార్ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.సోమవారం బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ వెంకటేశ్వర్లు ను కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

# రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



కాకినాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) : మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు కాకినాడ రూరల్ మండలం నేమం, వాకలపూడి, వలసపాకల గ్రామాలలో రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ శంకుస్థాపన చేశారు.ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ తొలి విడతలో భాగంగా నేడు 8 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయన్నారు. కాకినాడ రూరల్ మరియు కరప మండలాల్లో మౌలిక వసతులైన సీసీ రోడ్లు, డ్రైన్ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. కాకినాడ రూరల్ మండలంలో 3 కోట్ల 97 లక్షల నిధులతో పనుల ప్రారంభం మరియు కరప మండలంలోని అన్ని గ్రామాలకు గాను 4 కోట్ల 2 లక్షల నిధులతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్య ఎజెండాలో భాగంగా ప్రజలకు మౌలిక వసతులు కల్పనలో నేడు సీసీ రోడ్లు, డ్రైన్లు పనులను శంకుస్థాపన చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పంతం నానాజీ తెలపడం జరిగింది. అలాగే రెండో విడతలో భాగంగా రెండు మండలాలకు గాను సీసీ రోడ్లు, డ్రైనేజీలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసే విధంగా ఉపాధి నిధుల కొరకు 34 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని ఆయన తెలిపారు. ఈ పనులను కూడా త్వరలో సాంక్షన్ అయ్యేటట్లు చేసి వాటిని కూడా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఎమ్మెల్యే పంతం నానాజీ మీడియా మిత్రుల ద్వారా ప్రజలకు హామీ ఇచ్చారు.

# హస్తకళలను ప్రోత్సహించాలి: ఉప సంచాలకులు నాగార్జున



కాకినాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) : చేనేత,హస్తకళలను ప్రోత్సహించాలని ఉప సంచాలకులు జిల్లా సమాచారం డి.నాగార్జున అన్నారు.జెఎన్ టియుకె కళాశాల ఎదురుగా గల ఎగ్జిబిషన్ గ్రౌండు నందు ఈ నెల 5 వ తేదీ నుండి సెప్టెంబర్ 09వరకు నిర్వహించే ఆల్ ఇండియా క్రాఫ్ట్ బజార్,హస్తకళల ప్రదర్శన, విక్రయాలు డిడి . నాగార్జున ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హస్తకళలు, చేనేత వస్తువులు సరసమైన ధరలకు విక్రయిస్తు న్నందున వినియోగదారులను ప్రోత్సహించాలన్నారు.ఆల్ ఇండియా క్రాఫ్ట్ బజార్ పేరుతో దేశంలోని వివిధ ప్రాంతాల్లో లభించే ఉత్పత్తులను ఒకచోట చేర్చి ప్రదర్శించడం,అమ్మడం ఒక ప్రత్యేక కళ అని కాకినాడ నగర పరిసర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.విశాఖ ఆర్టిజన్స్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు మహ్మద్ నసీం మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన ముత్యాలు,కలంకారీ పెయింట్స్,మార్బుల్ బొమ్మలు, శరన్‌పూర్ చెక్కబొమ్మలు, బ్లాక్ మెటల్ అగర్ బత్తీలు,ఏటీఐ కొప్పాక బొమ్మలు,దుంపల ఆభరణాలు, తివాచీలు, రాజస్థాన్ బెడ్ షీట్లు, బెంగాల్ కాటన్ చీరలు, కాటన్ డ్రెస్ మెటీరియల్స్, మైసూర్ రగ్గులు అందుబాటులో ఉంటాయన్నారు.ఈ ప్రదర్శనలో ప్రదర్శించబడతాయి.టెర్రకోట,డోర్ కర్టెన్లు, దివాన్ షీట్లు, టాప్స్, కలంకారి డ్రెస్ మెటీరియల్స్, నైటీలు, బ్యాగులు,పాటియాలా ఘూట్స్, ఒరిస్సా అప్లిక్ వర్క్స్, స్టోన్ ఫోటోలు,మధుబని పెయింటింగ్స్, వెదురు వర్క్స్, మైట్ మెటల్స్,మెడిటేషన్ ఫోటోలు అనేక ఇతర రకాల వస్తువుల్లో చేర్చబడ్డాయి. ఈ ప్రదర్శన. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ ప్రదర్శన జరగనుంది. కళాకారులు ఈ ప్రదర్శనను వీక్షించి వారిని ప్రోత్సహించాలని కోరారు.

# దాతల కుమారుల చల్లని దీవెనలు అందుకున్న విద్యార్థులు



విస్సన్నపేట,ఆగష్టు 5 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో దాతల సహాయ సహకారాలతో ఏర్పాటు అయిన తొలి ప్రభుత్వ జూనియర్ కళాశాలైన కుక్కడపు మోహనరావు అండ్ ముత్తంశెట్టి సీతారామయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు వారి కుమారులు కేవీ నాగేశ్వరరావు ఎం సుబ్బారావు విద్యార్థిని విద్యార్థులకు టెస్ట్ బుక్స్ బ్యాగు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. వారిలో ఒకరైన వైభవ్ జ్యుయలరీ అధినేత నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆనాడు పేద విద్యార్థులకు ఇంటర్ విద్యను అందించాలనే దృఢ సంకల్పంతో అప్పటివరకు నూజివీడు, తిరువూరు ప్రాంతాలకు వెళ్లి చదువుకునే ఇంటర్ విద్యార్థులకు స్థానికంగా విద్యను అందించాలనే లక్ష్యంగా తనకు జన్మనిచ్చిన కుక్కడపు మోహనరావు ఆర్థిక చేయూత ఇచ్చినట్లు చెప్పారు. ఆనాడు 10 ఎకరాల స్థలాన్ని ఉచితంగా అందించిన ముత్తం శెట్టి సీతారామయ్య కుమారుడు సుబ్బారావు మాట్లాడుతూ బైపీసీ ఎంపీసీ సీఈసీ లతోపాటు హెచ్ఈసి గ్రూపు కూడా ఉండేదని కళాశాల ప్రారంభమవుతున్న సమయానికి సీటు కావాలంటే వందలాది మంది దరఖాస్తు చేసుకోగా సెకండ్ లిస్ట్ ,థర్డ్ లిస్ట్ కూడా రన్ అయ్యేదని విద్యార్థిని విద్యార్థులతో ఎంతో శోభాయమానంగా కళకళలాడేదని ఆయన చెప్పారు. ప్రైవేట్ విద్యా సంస్థలకు పోటీగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫలితాల శాతాన్ని పెంచితే ఆటోమ్యాటిక్ గా విద్యార్థులు పెరుగుతారని ఆనాడు ఇక్కడ పనిచేసిన కామర్స్ లెక్చరర్ స్థానిక సెయింట్ థెరీసాలో చదువుకొని ప్రిన్సిపల్ గా సేవలందిస్తూ ఆర్ ఐ ఓ స్థాయికి ఎదిగారని ఈ కళాశాలలో ఆనాడు విద్యను అభ్యసించిన విద్యార్థిని విద్యార్థులు దేశ విదేశాలలో ప్రొఫెసర్లగా డాక్టర్లు ఇంజనీర్లు శాస్త్రవేత్తలుగా ఎదగటమే గాక ఈనాడు వారి మనవాళ్లు ముని మనవాళ్లు కూడా ఇంటర్మీడియట్ చదివే వయసుకు వచ్చారంటే ఆనాటి లెక్చరర్లు పల్లె ప్రాంతంలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమేనని ఆయన తెలియజేశారు . రణగొణ ధ్వనులకు దూరంగా ప్రశాంత వాతావరణంలో పచ్చటి చెట్లు మధ్య విద్యను ఆర్జించుటము అంటే ఒక వరం అనే చెప్పాలన్నారు . కరస్పాండెంట్ కృష్ణ అర్జున రావు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంగా చదువుకుని కళాశాలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు తాము నివసించే జన్మభూమికి మంచి పేరు తేవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అరుదైన ఓరుగల్లు లెజెండ్ పురస్కారం అందుకున్న కమలాకర్



విస్సన్నపేట,ఆగష్టు 5 (వార్తాప్రభ) : వరంగల్లు కన్నతల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండమీది రాజన్ బాబు ఆధ్వర్యంలో ఓరుగల్లు లెజెండ్ పురస్కారాలు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవాదాయ పర్యావరణ మరియు అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొని బహుమతి ప్రధానం చేశారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేట మండల కేంద్రం మేడా కమలాకర్ అవార్డు అందించారు. మానవ హక్కుల ఉల్లంఘన పై అనేక కార్యక్రమాలు చేసిన నేపథ్యంలో ఈ పురస్కారానికి అర్హత సాధించడం జరిగిందని తెలుగు రెండు రాష్ట్రాల నుండి ముగ్గురిని సెలెక్ట్ చేయగా అందులో మేడా కమలాకర్ ఈ పురస్కారాన్ని కొండా సురేఖ వారి ఆధ్వర్యంలో ఓరుగల్లు వైభవాన్ని తలపించే రీతిలో ఘన సత్కారంతో పాటు ప్రశంసాపత్రం మరియు ఓరుగల్లు లెజెండ్ అరుదైన పురస్కారం అందించినట్లు నిర్వాహ సభ్యులు తెలిపారు. హ్యూమన్ రైట్స్ తెలుగు రెండు రాష్ట్రాల చైర్ పర్సన్ డాక్టర్ ఉన్నం జ్ఞాన సుందరి (తెలుగు రాష్ట్ర సీతక్క) పాల్గొన్నారు.

# పంట కాలవ పనులను పరిశీలించిన కూటమి శ్రేణులు..



కోడూరు,ఆగష్టు 5 (వార్తాప్రభ) : కోడూరు ప్రధాన కాలువ నుండి ఉల్లిపాలెం వెళ్లే 11వ నెంబర్ పంట కాలువలో ఇరిగేషన్ అధికారుల ఆధ్వర్యంలో పూడికతీత పనులు జరుగుతున్న తీరును పరిశీలించిన కోడూరు మండల కూటమినేతలు. వీరిలో కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు ,గోగినేని సోమశేఖర రావు ,ఉల్లి శేషగిరి, బచ్చు వెంకటేష్, మేడా శివాజీ, పిల్లి మల్లికార్జున్ రావు, వేములపల్లి శ్రీకృష్ణ బండే వెంకటేశ్వరరావు మరియు ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడిగా రవిసింగ్ ఏకగ్రీవ ఎన్నిక



కుత్బుల్లాపూర్,ఆగష్టు 5 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్ నగర్, గాజులరామారం లోని శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ని ఏర్పాటు చేసుకున్నారు. భవన నిర్మాణ కార్మిక కమిటీలో ఎన్నో రోజుల నుంచి కార్మికులకు అండగా ఉంటూ వారికి ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడికి వెళ్లి న్యాయం చేసిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి సింగ్ ను ఏకగ్రీవంగా శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, ఈ కమిటీలో ఉప అధ్యక్షునిగా ఏం విట్టల్, రాజు సాగర్, ప్రధాన కార్యదర్శి సహదేవ్, అఖిల్ షేక్, కోశాధికారి బాబూజీ, తలారి దుర్గయ్య, నాగరాజు, డేవిడ్ రాజు, ఆర్గనైజర్ గా స్వామి, రమేష్ సాగర్, మాణిక్యం, నరసింహ, దాస్, అడ్వైజర్స్ పాండు సాగర్ ఎం.శ్రీను, ఎస్.శ్రీను,కమిటీ సభ్యులు పరశురాం, ఎం.రఫీ, రాము, లంబాడి రమేష్, రవి... నూతన కమిటీ ఏర్పాటు చేశారు. కార్యక్రమం తర్వాత జెండా ఆవిష్కరణ, కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక కమిటీ సభ్యులు, స్థానిక కార్మికలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ విజిటర్ లీడర్షిప్ ప్రోగ్రాంలో పాల్గొన్న ఎల్బీనగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్.

● డిఐ ని అభినందించిన రాచకొండ సి పి సుధీర్ బాబు.



హైదరాబాద్/ఎల్బీనగర్,ఆగష్టు 5 (వార్తాప్రభ) : ఏప్రిల్ 29 నుండి మే 17వ తేదీ వరకు అమెరికాలోని యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ స్టేట్ బ్యూరో ఆఫ్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ అఫైర్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఇంటర్నేషనల్ విజిటర్ లీడర్షిప్ ప్రోగ్రాంలో పాల్గొన్న రాచకొండ కమిషనరేట్ ఎల్బీనగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న ఎర్రోజు సుధాకర్ ను రాచకొండ సిపి సుధీర్ బాబు నేరేడ్ మెట్ లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో అభినందించారు. ప్రపంచాన్ని మరింత సురక్షితమైన ప్రదేశంగా మార్చడంతో పాటు ఇండో పసిఫిక్ మరియు దక్షిణ మధ్య ఆసియా ప్రాంతాల్లో దేశాంతర నేరాల నియంత్రణ కోసం చేపట్టవలసిన చర్యల గురించి ఈ సెమినార్లు శిక్షణ ఇవ్వడం జరిగింది. కావున ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న నూతన అంశాలను రాచకొండ పరిధిలో నేర నియంత్రణ మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం కూడా ఉపయోగించాలని కమిషనర్ సూచించారు.

# ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తాం..

● చల్లపల్లి నూతన తహసీల్దార్ డీ.వనజాక్షి



చల్లపల్లి: అవనిగడ్డ,ఆగష్టు 5 (వార్తాప్రభ) : ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తామని నూతన తహసీల్దార్ డీ.వనజాక్షి అన్నారు. సోమవారం చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో నూతన తహసీల్దార్ వనజాక్షి బాధ్యతలు చేపట్టారు. ఆమెకు డీటీ కుమార్ బాధ్యతలు అప్పగించారు. కార్యాలయ ఉద్యోగులు, వీఆర్ఓలు, వీఆర్ఏలు స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వనజాక్షి మాట్లాడుతూ రెవిన్యూ సేవలు వేగవంతం చేస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పని చేస్తామని ఆమె స్పష్టం చేశారు.

# కంకిపాడు మండల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన వి. భవన్నారాయణ



కంకిపాడు,ఆగష్టు 5 (వార్తాప్రభ) : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తహసీల్దార్ల బదిలీల ప్రక్రియలో భాగంగా కంకిపాడు మండలం తహసీల్దారుగా ఎన్నికల నిర్వహణలో భాగంగా వచ్చి విధులు నిర్వహించిన ఎం రామకృష్ణ ను తూర్పు గోదావరి జిల్లాకు బదిలీ అయ్యారు. నందివాడ మండలం లో తహసీల్దార్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న భవన్నారాయణను కంకిపాడు మండల తహసల్దార్‌గా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపటారు. ఆయనకు కార్యాలయంలోని డిప్యూటీ తహసీల్దార్ నాగరాజు, ఆర్ఐ రాజా సర్వేయర్, మండలంలో పలు గ్రామాల వీఆర్వోలు స్వాగతం పలికి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన భవన్నారాయణ మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల ప్రజలకు ఎల్లవేలలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పాలనా పరంగా ఎలాంటి అవకతవలు జరగకుంటా ప్రజలకు పారదర్శంగా సేవలు చేస్తానన్నారు.

# బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి

● తల్లులకు సూచించిన సిడిపిఓ సముద్రవేణి



పెడన,ఆగష్టు 5 (వార్తాప్రభ) : పసిపిల్లలకు తల్లిపాత్రమే ఇవ్వాలని సిడిపిఓ సముద్రవేణి సూచించారు. పెడన మండలం ఉప్పల కలవగుంట గ్రామంలో సోమవారం నాడు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించి తల్లులకు తగు సూచనలు సలహాలు అందజేశారు. ఆరు నెలల వరకు కచ్చితంగా బిడ్డకు తల్లిపాలే ఇవ్వాలని ఆమె అన్నారు. తల్లి పాలల్లో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని ఫలితంగా బిడ్డలు అనారోగ్యానికి గురికారని చెప్పారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు కమలాపురం ఉప్పలవుకలగుంటకు సంబంధించిన గర్భిణీలకు బాలింతలు పాల్గొన్నారు. కమలాపురం సర్పంచి గుడిసేవ శ్రీనివాసరావు మాజీ సర్పంచి గుడిసేవ నవీన్ సూపర్వైజర్ కల్పవల్లి ఏ ఎన్ ఎం సుహాసిని ఎం ఎస్ కె కృపావాణి సిహెచ్ఓ జయవాణి అంగన్వాడీ కార్యకర్తలు రంగనాయకమ్మ అనురాధ వాణిశ్రీ గీత పార్వతి కుమారి సుజాత విజయలక్ష్మి రజిని గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు

# చార్జి తీసుకున్న ఎమ్మార్వో కే లక్ష్మీ కళ్యాణి



విస్సన్నపేట,ఆగష్టు 5 (వార్తాప్రభ) : స్థానిక మండల తాసిల్దారుగా కే లక్ష్మీ కళ్యాణి తిరువూరు ఆర్డీవో కే మాధవి చేతుల మీదుగా చార్జి తీసుకున్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆమె చెప్పారు.

# స్మశాన వాటికకు వెళ్లే రహదారి నిర్మాణం చేయండి..!



కోడూరు,ఆగష్టు 5 (వార్తాప్రభ) : కోడూరు కృష్ణాపురం గ్రామాల మధ్య ప్రధాన పంట కాలువ ప్రక్కన ఉన్న స్మశాన వాటికకు రహదారి నిర్మాణం చేపట్టాలని సోమవారం స్మశాన వాటిక అభివృద్ధి కమిటీ సభ్యులు కోడూరు ఎంపీడీవో ఆర్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందించారు. కోడూరు శివారు ఇస్మాయిల్ బేగ్ పేట, యర్రా రెడ్డిపాలెం, నాయుడుపేట, గ్రామాలకు సంబంధించిన హిందువుల స్మశాన వాటిక బాగా పల్లంగా ఉండుట కారణంగా వర్షాకాలం స్మశాన వాటిక లోపలికి వెళ్లేందుకు ఇబ్బంది కరంగా ఉందన్నారు. కావున మండల పరిషత్ నిధులతో గాని ,గ్రామపంచాయతీ నిధులతో గాని పంట కాలువ పైనున్న కాలిబాట వంతెన దగ్గర నుంచి స్మశాన వాటిక వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవుల బసవయ్య, కటారి శ్రీనివాసరావు, కోట సత్యనారాయణ, తోట చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**గుడివాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** ఆదివారం ఉదయం రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో స్థానిక కోతిబొమ్మ సెంటర్ లోని డా॥ టి.ఎల్.పెరుమాళ్ళు హాస్పటల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించ బడినది. కీ.శే. డా॥ టి.ఎల్.పెరుమాళ్ళు, పద్మావతి మరియు కీ॥శే॥ చలసాని చౌదరి రాయన్ గార్ల జ్ఞాపకార్థం పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజి మరియు హాస్పిటల్, పెదఅవుటపల్లి వారిచే నిర్వహించబడిన ఈ మెడికల్ క్యాంపు లో నరాలు, ఎముకలు, గుండె సంబంధిత, బి.పి., షుగర్, ఆయసం వంటి అనేక వ్యాధులకు సూపర్ స్పెషాలిటీ డాక్టర్లచే వైద్యం అందించబడినది. అంతేగాక వచ్చిన పేషంట్స్ కు అవసరమైన మందులను రోటరీ క్లబ్ వారు ఉచితంగా అందించారు. దాదాపు 100 మంది పేషంట్లు ఈ ఉచిత వైద్య శిబిరం నందు లబ్ధి పొందారు. ఈ మెడికల్ శిబిరం నందు రోటరీ పూర్వాధ్యక్షులు డా॥ సి.సూర్య చంద్రరావు, సభ్యులు కొల్లి పూర్ణప్రసాద్, మహదేవ దేశాయి, కోశాధికారి నరహరిశెట్టి ప్రసాద్, డా॥ చలసాని లలిత కుమారి, తుమ్మల ప్రభాకర్, శ్రీహరి, గంటా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి జయంతి



**గుడివాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** కీ.శే జంధ్యాల పాపయ్య శాస్త్రి సాహిత్యం ఆబాలగోపాలనికి అర్థమయ్యే విధంగా సరళంగా ఉంటుందని డా. కొడాలి సోమ సుందరరావు పేర్కొన్నారు. తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యాన స్థానిక రాజేంద్ర నగర్ శాఖా గ్రంథాలయంలో కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సోమసుందరరావు మాట్లాడుతూ తెలుగు వారి ప్రతి ఇంట జంధ్యాల రచించిన ఘంటసాల ఆలపించున పుష్పవిలాపం ఈనాటికీ సుమధురంగా వినబడుతుంది అన్నారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయురాలు పి.వెంకట శైలజకు జంధ్యాల పాపయ్య శాస్త్రి స్ఫూర్తి పురస్కారం 2024 ను అందజేశారు. డైట్ విశ్రాంత ప్రధానాచార్యులు ఎమ్ వి జి ఆంజనేయులు, మానవతా జిల్లా అధ్యక్షురాలు దండమూడి జయలక్ష్మి తదితరులు వేదికపై ఆశీనులై ప్రసంగించారు. కార్యక్రమంలో త్రిభాషా కవి హెచ్ ఆర్ చంద్రం, మోకా మాధవరావు, నూలు సాంబశివరావు, దుగ్గిరాల ఆనంద మోహన బోస్, ఆర్వీల్ నరసింహారావు, వసుధ బసవేశ్వరరావు, గొల్లేరు శ్రీనివాసరావు, నందివాడ మండల విద్యాశాఖాధికారి గూడపాటి దేవిడ్ రాజు, మట్టా రాజా, డా. పుల్లేటికుర్తి శ్రీనుబాబు, మానవత సంస్థ కార్యదర్శి నందమూరి పద్మజ, ఉపాధ్యక్షులు దండమూడి సీతారామ స్వామి, చోడవరపు రూప తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ పట్టణంలో తల్లి పాల వారోత్సవాలు



**గుడివాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** పట్టణ పరిధిలోని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారు 12, 13 వార్డుల పరిధిలోని 13వ వార్డ్ నందలి 2 అంగన్వాడీ కేంద్రాలలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించి తల్లులు గర్భవతులు బాలింతలు 2 సంవత్సరముల లోపు పిల్లల తల్లులు హాజరైనారు తల్లి పాల ప్రాముఖ్యత పోషకాహారం విలువలు గురించి అవగాహన కల్పించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో ఏ.సి.ఓ పి.ఓ ఎం. పద్మావతి వార్డ్ కమిటీ శ్రీనివాసరావు, ఏఎన్ఎం, ఆశావర్కర్లు, ఎం.ఎస్.కె బి.రేణుక ఏడబ్బుడబ్బు ఎం. ఉదయలక్ష్మి బి. శ్రీదేవి మరియు తల్లులు పెద్దలు పాల్గొన్నారు.

**బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలి : స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి విజయ ఫ్లోరెన్స్..** స్థానిక స్కావెంజర్స్ కాలనీ, 6వ వార్డ్ -2, 6వ వార్డ్ -3 అంగన్ వాడీ సెంటర్ల నందు తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఏ. విజయ ఫ్లోరెన్స్ మాట్లాడుతూ గర్భవతులను బాలింతలను ఉద్దేశించి మాట్లాడుతూ గర్భం దాల్చినప్పటి నుండి డెలవరీ సమయానికి 10 నుండి 12 కె.జీ.ల బరువు పెరగాలి అని.. అలాగే హెచ్.బి.టి. 12 గ్రా॥ ఉండాలని బిడ్డ పుట్టిన వెంటనే 1 గంటలోపే ముర్రు పాలు పట్టించాలని 6నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే బిడ్డలకు ఇవ్వాలనీ తెలియజేసారు. అలాగే అంగన్ వాడీ నుండి అందే "బాల సంజీవని" మరియు గ్రుడ్లు, పాలు టేక్ హోం రేషన్ అయిన బియ్యం, పప్పు, నూనె వాటిని ఏ విధంగా వినియోగించుకోవాలో తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె. నాగజ్యోతి, వార్డు టీడీపీ నాయకులు ఆరేపల్లి పాండు, సచివాలయ ఏఎన్ఎం లు, ఎంఎస్కే అంగన్వాడీ టీచర్లు మరియు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక స్వేచ్ఛా పై అవగాహన పెంపొందించుకోవాలి..



**గుడివాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో ఎం.బి.ఎ. మరియు ఎం.సి.ఎ. విద్యార్థులకు ఆర్థిక స్వేచ్ఛ అనే అంశము మీద గెస్ట్ లెక్చర్ సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా జి.సుధాకర్, ఫ్రీ లాంసర్, స్టాక్ మార్కెట్ నుంచి విచ్చేసారు. ఆయన మాట్లాడుతూ యుక్త వయసునుంచే విద్యార్థినీ, విద్యార్థులు వివిధ రంగాలలో పెట్టుబడి పెట్టడం మీద అవగాహన పెంచుకోవాలని మరియు సెక్యూరిటీసులో పెట్టుబడి పెట్టేముందు ఎలా పెట్టాలి ఎప్పుడు పెట్టాలని బాగా ఆలోచించి స్టాక్ బ్రోకర్స్ యొక్క సలహాలు సూచనలు పరిగణనలోకి తెసుకోవాలని పేర్కొన్నారు. అలాగే మార్కెట్లో బ్యాంక్స్ నుంచి లభించే అప్పులమీద అవగాహనా పొందాలి. మనకు వచ్చే ఆదాయం మరియు ఖర్చుల మీద ఎప్పుడు కప్పుడు నివేదికను సిద్ధం చేసుకోవాలని మరియు ఈ విధముగా ఆర్థిక స్వేచ్ఛ మీద ఆలోచన లను మరింత పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్., వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి బి.ఎస్.ఎస్. పద్మజ, కళాశాల ప్రెసిడెంట్ శ్రీ ఎల్. ఆర్.కె. ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ శ్రీ కె.ఎస్.అప్పారావు, మరియు ఎం. బి.ఎ. విభాగాధిపతి శ్రీమతి డాక్టర్ ఎం.బి. సువర్చల, ఎం.సి.ఎ. విభాగాధిపతి శ్రీమతి సి.హెచ్. మల్లిక, ఎం.బి.ఎ., ఎం.సి.ఎ. అధ్యాపకులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం, గుడివాడ వారి ఆధ్వర్యంలో మంత్రి టి.జి. భరత్ పుట్టినరోజు వేడుకలు..



**గుడివాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** సోమవారం స్థానిక నెహ్రూచౌక్ సెంటర్లో రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి టి.జి భరత్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు పుట్టినరోజు కేక్ను ఆర్యవైశ్య సంఘం నేతలతో కలసి కట్ చేసారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ యలవర్తి మాట్లాడుతూ అర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు గోకవరపు సునీల్ యూత్ చే మంత్రి భరత్ పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం, ముఖ్యంగా హాస్పిటల్ నందు రక్తదాన కార్యక్రమం.. అలాగే రోగులకు పండ్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, అర్యవైశ్య సంఘ నాయకులు తిరివీధి సుబ్బారావు, సూరే గాంధీ, బెజవాడ బాగేశ్వరరావు, పరిశే వెంకటేశ్వరావు, తాడిపర్తి సురేష్, ఇదుపుల జగత్, దోసపాడు హరిప్రసాద్, సురేష్, పృద్వీ, సాయిరాం, పవన్, రామిధేని వేణు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి యువమోర్చ అధ్వర్యంలో తల్లికోక మొక్క - బిజెపి పట్టణాధ్యక్షుడు యర్రబోతు



**గుడివాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ప్రజలకు పూర్తి అరోగ్యం చేకుర్చలనే సంకల్పనతో తల్లికోక మొక్క అనే కార్యక్రమాన్ని నిర్వహిం చేందుకు యువమోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ములగపాటి శివరామకృష్ణరాజు పాఠశాలలో మొక్కలు నాటడం అభినందనీయమని బిజెపి పట్టణాధ్యక్షుడు యర్రబోతు అర్జున్ అన్నారు. సోమవారం స్థానిక రాజేంద్రనగర్ లోని మున్సిపల్ పార్కు స్కూల్లో బిజెపి యువ మోర్చ అధ్వర్యంలో జూన్ 23 నుండి ఈ నెల 14వ వరకు తల్లి కోక మొక్క అనే కార్యక్రమంలో భాగంగా యువమోర్చ నాయకులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువ మోర్చ ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణరాజు మాట్లాడుతూ దేశంలో ప్రతి ఒక్కరు కాలుష్యం కోరల్లో చిక్కుకుని అనారోగ్యాల పాలు అవుతున్నరన్నారు. ప్రతి ఒక్కరు అరోగ్యంగా ఉండలనే ఉద్దేశంతో బిజెపి నేతృత్వంలో పాఠశాలలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో బిజెపి బలోపేతం చేయడం కోసం యువ మోర్చ పలు కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చ జిల్లా అధ్యక్షుడు నాగలింగం అయ్యోధ్య రామచంద్రరావు, బిజెపి పార్లమెంట్ కన్వీనర్ సూరే గాంధీ, నాయకులు పర్చూరీ మురళీ, స్టాలేన్, కొత్త కిరణ్, విష్ణు, లీలాసుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం అందజేసిన షాపూర్ భాను



**కుత్బుల్లాపూర్,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** సూరారం కాలనీలోని నల్ల పోచమ్మ దేవాలయం పున ప్రతిష్ఠ, నిర్మాణ కార్యక్రమం చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం నల్ల పోచమ్మ దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పునర్నిర్మాణానికి గానూ షాపూర్ భాను లక్ష రూపాయలు విరాళం ప్రకటించి కమిటీ సభ్యులకు. అందజేశారు. ఆదివారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో దాదాపుగా వేయమందికి పైగా భక్తులు పాల్గొని అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు వేణు ముదిరాజ్, యశ్వంత్ రెడ్డి, అనిల్ కుమార్, కృష్ణ, రాము, చందు, కృష్ణార్జున, పవన్, బాలకృష్ణ, బస్వరాజు, శ్రీనివాస్, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాలతో ఆగస్ట్ 7న హలో బిసి చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

- **ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్**



**హైదరాబాద్,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ చలో ఢిల్లీ పోస్టర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది. పోస్ట్ ఆవిష్కరణ తర్వాత కిరణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఓబీసీలకు అన్యాయాన్ని ఖండిస్తూ తక్షణమే బిజెపి గవర్నమెంట్ కులగణన చేపట్టి ,బీసీలకు రాజ్యాధికారంలో జరుగుతున్న అన్యాయాలకు అడ్డుకట్టలు తొలగించి బీసీలకు న్యాయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భేరి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టాలని, బీసీలకు దామాషా పద్ధతిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు 52% కల్పించాలని అన్నారు. ప్రైవేట్ సెక్టార్లలో కూడా బీసీ రిజర్వేషన్లను అమలుపరచాలని అన్నారు. దేశవ్యాప్తంగా ఓబీసీ ఫెలోషిప్లను పెంచాలని అన్నారు.అన్ని బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ ప్రతినిధులు ఆగస్టు 7వ తేదీన హలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు రాకేష్ దత్త పద్మశాలి, ప్రవీణ్ కురుమ, శివ యాదవ్, రాజు గౌడ్, వెంకట్ ముదిరాజ్, కృష్ణ వడ్డెర, సాకలి కుమార్, అశోక్ మున్నూరు కాపు, మంగలి వెంకటేష్, మరియు ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఆగస్టు 7 వ తేదీన ఢిల్లీలో జంతర్మంతర్ మండల్ దివాస్ మండల్ కమిషన్ లో ఉన్న అన్ని సిఫార్సులను అమలు చేయాలనే సంకల్పంతో హలో బిసి చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం మైలవరం లోని విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల భవన్ లో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, ఏపీ ఎంపీ ఎ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్ తో.. ఆగిరిపల్లి పాత్రికేయ మిత్రబృందం...

-ఆగిరిపల్లి,ఆగష్టు 5 (వార్తాప్రభ) :

# మన చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉంటారు - కార్పొరేటర్ పగుడాల శిరీషా బాబూరావు



**కూకట్పల్లి,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీహరినగర్ వసుంధర హాస్పిటల్ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "స్వచ్ఛధనం పచ్చదనం" కార్యక్రమంలో భాగంగా సోమవారం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని స్థానిక కార్పొరేటర్ పగుడాల శిరీషా బాబూరావు, నోడల్ అధికారి వాణిశ్రీ ల ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలో వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా పారిశుధ్యం పరిశుభ్రతలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని, మహిళలు ఇంటిలో సేకరించే చెత్తను ముంటి ముదుకు వచ్చే స్వచ్ఛ ఆటోలలోనే వేయాలని, ఎక్కడబడితే అక్కడ వేయడం వల్ల స్వచ్ఛత లోపించి ప్రజలు ఆరోగ్యం బారిన పడతారని, ముఖ్యంగా చిన్నారులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారని తెలిపారు. ప్రధానంగా వర్షాకాలం కావడంవల్ల వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున మురికి కాలువలు, నాలాలు, వర్షపు నీరు చేరకుండా చూడాలన్నారు. మన ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని కార్పొరేటర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ మాజీ కార్పొరేటర్ బాబూరావు, బాలాజీనగర్ వార్డ్ కార్యాలయం ఇన్చార్జి టి.కె ప్రభాకర్, సి.ఓ సురేష్, శ్రీహరినగర్ అసోసియేషన్ అధ్యక్షులు జయరాజ్, కార్యదర్శి డా. రాజేంద్రప్రసాద్, భాస్కర్ రావు, సుశీల్ కుమార్, లీడర్ బాబు, స్థానికులు నాయుడు, మోహన్ రావు, వేంకటేశ్వర రావు, వీరేశం, ఎస్ఎఫ్ఏ లు, ఆర్.పి లు, జిహెచ్ఎంసి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ తీర్పుపై సంబురాలు.. పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**హైదరాబాద్/ఎల్బీనగర్,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు పచ్చజెండా ఊపిన నేపథ్యంలో ఎల్.బి.నగర్ చౌరస్తాలో గల అంబేడ్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి, మాదిగ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్స్ ఒకరికి ఒకరు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 30సం.ల నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మాదిగల ఉపకులాల ఏ బి సి డి ఫలించిందన్నారు.ఈ కార్యక్రమంలో తూర్పాటి చిరంజీవి,అడాల రమేష్,మల్లెపాక యాదగిరి,కొంగర మహేష్,రుద్రాల స్వామి,సుదర్శన్,కొత్తపేట్ ప్రభాకర్,ఏర్పుల గాలయ్య,బాలాజీ,ఇటుకల యాదగిరి,జోగు నగేష్,బోయ అంజయ్య,బిక్షపతి,జలంధర్, నిర్మల,విజయలక్ష్మి,అనిత,నిర్మల,ఆనంద్,జంగయ్య మరియు ఎల్బీనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ విభాగం నాయకులు మరియు ఎమ్మార్పీఎస్ దళిత సంఘాల నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని మరింత అందంగా ,అభివృద్ధి పదంలో ఉంచడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం - కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** మాదాపూర్ వార్డ్ కార్యాలయంలో జి.హెచ్.ఎం.సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం-పచ్చదనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని జి.హెచ్.ఎం.సి అధికారులు ఈ.ఈ సుదర్శన్,ఏ.ఈ ప్రశాంత్,శానిటేషన్ ఎస్.ఆర్.పి శ్రీనివాస్ రెడ్డి,ఎలక్ట్రికల్ ప్రేమ కుమార్ యాదవ్,డివిజన్ నాయకులు,ప్రజలతో కలిసి మొక్కలను నాటారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్బిరెడ్డి మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అందంగా మరింత అభివృద్ధి చేసే విధంగా ప్రజల భాగస్వాములతో కలిసి ముందుకు సాగుతుందని,గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి పక్క ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని,ప్రజలు తమవంతు బాధ్యతగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సురేష్ నాయక్,నియోజకవర్గ నాయకులు సయ్యద్ గౌస్,మహిపాల్ యాదవ్,మునఫ్ ఖాన్,నారాయణ రెడ్డి,వెంకట్రామిరెడ్డి, ముక్తర్, అశోక్, ఓ.కృష్ణ,సర్దార్, శ్యామ్,శ్రీను,వెంకట్,ప్రతాప్,డివిజన్ నాయకులు,యువ నాయకులు,మహిళా నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నవ మనుగడకు పర్యావరణమే కీలకము -కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి లో గల గచ్చిబౌలి డివిజన్ వార్డ్ కార్యాలయం ప్రాంగణంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించి మొక్కలు నాటిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పచ్చదనాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ప్రజలను,అధికారులను కోరిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.కాలనీ బస్తీలు లో సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల పరిశుభ్రత ఉంచుకోవడానికి ఈ కార్యక్రమం ఉద్దేశం.మన చుట్టూ పక్కల పరిశుభ్రత ఉంటేనే ఆరోగ్యం బాగుంటుంది.మన వార్డులను, మన ఇండ్లలను పరిశుభ్రత పాటించాలని తెలిపారు.ఐదు రోజులు పాటు సాగేలా వివిధ ప్రణాళికలతో పాటు కాలనీ బస్తీలు లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు అన్ని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.మానవ మనుగడకు పర్యావరణమే కీలకమని, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి స్వచ్ఛదానం పచ్చదనం దోహదపడుతుందని అన్ని అన్నారు.ప్రతి ఒక్కరూ చెట్లను నాటి పచ్చదనాన్ని పెంపొందిస్తే వాతావరణ కాలుష్యం తగ్గి ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారన్నారు.భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే ఆస్తి పర్యావరణాన్ని కాపాడటమే అని ... ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సంజయ్,డిఈ విసాలాక్షి,ఏఈ జగదీష్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,యాదయ్య, గచ్చిబౌలి డివిజన్ కిసాన్ మూర్చ అధ్యక్షులు కిషన్ గౌలీ,జిహెచ్ఎంసి ఎస్ఎఫ్ఏ లు భారత్,రాందాస్,శ్రీనివాస్, కిష్టయ్య,రాఘు,జవాన్, సీనియర్ నాయకులు నర్సింగ్ నాయక్,ప్రసాద్, శ్రీనివాస్ , రాజు,నర్సింగ్ రావు, యాదయ్య, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ జావేద్,కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీకాంత్,టాక్ ఇన్స్పెక్టర్ మురళీ,శ్రీనివాస్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు,మహిళా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



ఫ్రెండ్షిప్ డే సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారిచే నిర్వహించబడిన ఒక కార్యక్రమంలో, రొటేరియన్స్ అందరు ఫ్రెండ్షిప్ డే సెలబ్రేట్ చేసుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులు మరియు ఫ్రెండ్షిప్ అండ్ ఫెలోషిప్ చైర్ డా॥ ఎం.అజయ్ రాజ్ సూచనలతో ఫ్రెండ్షిప్ అండ్ ఫెలోషిప్ మెంబెర్ ఆర్టిఎన్. తుమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్స్ కట్ చేయటం జరిగింది. మన రొటేరియన్స్ పాస్ట్ ప్రెసిడెంట్ ఆర్టిఎన్.యలమంచిలి రెడ్డియ్య చౌదరి, ఆర్టిఎన్.సాగిరాజు రామరాజు, ఆర్టిఎన్ జి.టి.ఎన్.వీరేంద్ర, ఆర్టిఎన్ డా॥ మాగంటి శ్రీనివాస్, ఆర్టిఎన్ బి.ఎల్.డి.శివ గుప్తా, ఉపాధ్యక్షులు ఆర్టిఎన్. యలమంచిలి సుహాస్, మరియు ఆహ్వానితులు పాల్గొన్నారు.

-గుడివాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188